Follow: @ANNTELUGU
01-04-2025
# మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 116 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

ANN తెలుగు





## మహేష్ మాస్టర్.. బ్లాక్ బెల్ట్

టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ కు బ్లాక్ బెల్ట్

**ఎంత ఎత్తుకు ఎదిగినా కరాటేను మరువని కాంగ్రెస్ చీఫ్**
**మహేష్ గౌడ్ క్రీడా స్ఫూర్తికి ప్రశంసలు**

**హైదరాబాద్, మహా :** టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బ్లాక్ బెల్ట్ ప్రధానోత్సవం జరిగింది. ఓ వైపు అధికార కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర చీఫ్ గా ఉంటూ, అటు ప్రభుత్వ నిర్ణయాల పరిణామాల సమన్వయం, ఇటు క్యాడర్.. నేతల నుండి ఎదురయ్యే సవాళ్ళను చాకచక్యంగా పరిష్కరిస్తూనూ తనలోని కరాటే మాస్టర్ ను కొనసాగించిన మహేష్ కుమార్ గౌడ్ కరాటే అంటే తనకు ఎంత ప్రాణమో చాటిచెప్పాడు. సోమవారం వెస్ట్ మారేడుపల్లి లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుంచి బ్లాక్ బెల్ట్ సెవెంత్ డెన్ ( షిచిదాన్ ) ను గ్రాండ్ మాస్టర్ ఎస్. శ్రీనివాసన్ ప్రధానం చేశారు. మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత కుమార్, మొండయ్య కి బ్లాక్ బెల్ట్ 8వ డెన్ ఈ సందర్భంగా ప్రధానం చేశారు. కరాటే తన జీవితంలో భాగమని ప్రకటించిన మహేష్ కుమార్ గౌడ్ తాజాగా నిర్వహించిన జాతీయపోటీలు సూపర్ సక్సెస్ అయ్యాయి.

**టాప్ న్యూస్**

### ఇది జోక్ కాదు.. అమెరికాకు మూడోసారి అధ్యక్షుడిని అవుతా



- డోనాల్డ్ ట్రంప్

03

### ఆ 400 ఎకరాలు అమ్మడమే సర్కారు లక్ష్యం

- అర్ధరాత్రి యంత్రాలు వినియోగిస్తున్నరు
- ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



03

### ఢిల్లీ బాట పట్టిన కాంగ్రెస్ నేతలు

- ఏప్రిల్ 2న బీసీ సంఘాల మహా ధర్నా
- మద్దతుగా హాజరుకానున్న సీఎం, పీసీసీ చీఫ్, మంత్రులు

03



### స్పెషల్ ఫ్లైట్ లో ముంబాయికి కొడాలి నాని

- అక్కడే సర్జరీ చేయించుకోనున్న ఏపీ మాజీ మంత్రి
- జగన్ సూచనతో కుటుంబ సభ్యుల నిర్ణయం

వివరాలు 2లో



### ఔటర్‌పై పెరిగిన టోల్ ఛార్జీలు

- హైవేలపై తగ్గిన టోల్ ఫీజులు
- నేటి నుంచి కొత్త ఛార్జీలు అమలు

వివరాలు 2లో



### జోగులాంబ అమ్మవారికి భారీ కానుక

- 1.585 కిలోల బంగారు కిరీటం బహూకరించిన ఐటీ ఉద్యోగులు
- కిరీటం విలువ కోటి 60లక్షల 10వేల 401 రూపాయలు

వివరాలు 2లో



### పత్తి రైతులకు కొత్త భారం

- విత్తన ధరల పెంపుతో పత్తి సాగుపై ప్రభావం
- ఖమ్మం రైతులకు రూ.5కోట్ల నష్టం
- ఐదేళ్లలో రూ.171 మేర పెరిగిన విత్తన ధర

వివరాలు 2లో





# తెలంగాణకు భారీ పెట్టుబడులు

**వాన్ గార్డ్ జీసీసీతో ఒకేసారి 2300 ఉద్యోగాలు**

## హైదరాబాద్ లోనే వాన్ గార్డ్ ఇండియా తొలి కార్యాలయం

**గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్ హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మహా :** తెలంగాణకు భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. మెగా సంస్థలు హైదరాబాద్ కు క్యూ కడుతున్నాయి. సుస్థిరపాలన, ప్రభుత్వ స్నేహపూర్వక విధానాల వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు దిగ్గజ కంపెనీలు ప్రకటిస్తున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి పెట్టుబడి నిర్వహణ కంపెనీలలో ఒకటైన వాన్‌గార్డ్ సంస్థ రాష్ట్రంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దేశంలోనే తొలి కార్యాలయం హైదరాబాద్ లోనే స్థాపించనున్నట్లు వ్యాన్ గార్డు సంస్థ వెల్లడించింది. దీంతో హైదరాబాద్ కార్యాలయంలో 2,300 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ నిపుణులకు అవకాశాలు రానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇవాళ వాన్ గార్డు కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ లో భేటీ అయ్యారు.

వివరాలు 3లో

## హెచ్ సీఏపై సీఎం సీరియస్

**పాస్ ల కోసం రాష్ట్ర ప్రతిష్ట దెబ్బ తీస్తారా..?**

**విజిలెన్స్ విచారణకు ఆదేశించిన రేవంత్**

**మహా :** సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. హెచ్ సీఏ వైఖరిని తప్పు పట్టిన సీఎం ఎస్ ఆర్ హెచ్ ను వేధించవచ్చని ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి హెచ్ సీఏ పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

మిగతా 3లో

## అలజడి

**ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే**

**టీజీఐఐసీ ప్రకటన**

- భూమి తమదేనని కోర్టు ద్వారా ప్రభుత్వం నిరూపించుకుంది
- హెచ్ సీయూ రిజిస్ట్రార్ ను అధికారుల బృందం కలిసి వివరించింది
- ఆందోళనల వెనుక రియల్టర్లు, రాజకీయ పార్టీలున్నాయి
- 400 ఎకరాలలో ఎలాంటి చెరువులూ లేవు

**మహా :** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ సోమవారం కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి అంగుళం భూమి కూడా లేదని స్పష్టం చేసింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. 400 ఎకరాలు అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీజీఐఐసీ వెల్లడించింది. ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేసింది.

వివరాలు 3లో

## శివజ్యోతిపై సంచలన ఆరోపణలు

**10 కోట్ల స్కామ్ అంటూ ప్రపంచయాత్రికుడు అన్వేష్ ప్రకటన**

**సోషల్ మీడియాలో గంట వీడియో**

**5 కోట్ల ఇల్లు.. బీఎండబ్ల్యూ కారు, 10ఎకరాల భూమి అంటూ ఆరోపణలు**




మిగతా 2లో

## ఫిలిప్పీన్స్ కు తెలంగాణ బియ్యం

**కాకినాడ పోర్టుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో పండిన బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేస్తున్నారు. అందులో భాగంగా 12,500 టన్నుల బియ్యం తొలివిడత కాకినాడ పోర్ట్‌నుంచి షిప్‌లో బయలుదేరుతున్నాయి. సోమవారం సివిల్ సప్లైయ్స్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి షిప్‌ను ప్రారంభించారు.

మిగతా 2లో



## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై సిట్ ఏర్పాటు

- 90 రోజుల్లో నివేదిక అందించాలి
- ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

వివరాలు 2లో

## ఛత్తీస్ గడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత రేణుక మృతి

- తెలంగాణ కు చెందిన రేణుక పై రూ.45లక్షల రివార్డు
- మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బలు
- మూడుమాసాల్లో 200మంది మృతి

వివరాలు 3లో

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | జనరల్ వార్తలు | GENERAL NEWS | మంగళవారం, హైదరాబాద్ | 01-04-2025
ANN తెలుగు

# శివజ్యోతిపై.. సంచలన ఆరోపణలు

## 10కోట్ల స్కామ్ అంటూ ప్రపంచ యాత్రికుడు అన్వేష్ ప్రకటన

- సోషల్ మీడియాలో గంట వీడియో
- 5 కోట్ల ఇల్లు.. బీఎండబ్ల్యూ కారు, 10ఎకరాల భూమి అంటూ ఆరోపణలు
- బెట్టింగ్ యాప్ ల కారణంగా 200 మంది మరణానికి కారణమయ్యారంటూ తీవ్ర ఆరోపణలు
- నేరుగా యాప్ ల లింక్ లను టెలిగ్రామ్, ఫేస్ బుక్, ఇన్ స్టా ద్వారా పంపారని ఆరోపణలు
- ఇంతవరకు శివజ్యోతిని విచారించని పోలీసులు.. రేవంతన్న మీరే దుర్మార్గుల ఆటకట్టించాలి అంటూ నెటిజన్ల పోస్టులు




**హైదరాబాద్, మహా :** జ్యోతక్కగా మీడియా ప్రోగ్రామ్ లలో పలకరించిన శివజ్యోతి ఆకస్మికంగా బెట్టింగ్ యాప్ ల కారణంగానే కోట్లకు పడగెత్తారంటూ ప్రపంచయాత్రికుడు అన్వేష్ సంచలన ఆరోపణలు చేశాడు. బెట్టింగ్ యాప్ లకు వ్యతిరేకంగా గళమెత్తిన అన్వేష్ పలువురి బండారాన్ని, బాధితుల గోడును ప్రజల ముందు చర్చకు పెట్టాడు. బెట్టింగ్ భూతం.. ఎన్నో కుటుంబాలను నాశనం చేస్తోంది. ఎందరినో బలి తీసుకుంటోంది. బెట్టింగ్ యాప్లకు బానిసలుగా మారి.. అప్పుల పాలై.. చివరకు వాటిని తీర్చలేక ప్రాణాలు తీసుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఇప్పటిదాకా బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేయడంతో పాటు కొందరు యాప్ లను నేరుగా తమ ఫాలోయర్లకు పంపడంతో వారు ఉత్సాహంతో జేబులు గుల్ల చేసుకున్న సందర్భాలున్నాయి. బిగ్ బాస్ షో తర్వాత బెట్టింగ్ యాప్ ల దందా చేసిందంటూ ఆరోపణలు చేశారు. ఫేక్ ఇల్లీగల్ అయిన బినోమో తో పాటు పలు బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్ ల దందాతో ఉదయం మధ్యాహ్నం.., సాయంత్రం టెలిగ్రామ్, ఇన్ స్టా, ఫేస్ బుక్ ల ద్వారా వీటిని 24 గంటలు ప్రమోట్ చేసిందని, కొందరు నేరుగా పంపిన లింక్ ల ద్వారా రూ.10లక్షల నుండి 20 లక్షలు పోగొట్టుకున్నారని ఆరోపించారు. ఇలా వచ్చిన వాటితోనే బంగారాహిల్స్ లో రూ.5కోట్ల ఇల్లు, మహబూబ్ నగర్ హైవే పై 10 ఎకరాల భూమి, బిఎండబ్ల్యు కారు కొనుగోలు చేసిందంటూ ఆరోపించారు. కాగా జ్యోతక్కకు 20 కోట్లపైన ఆస్థి ఉందని, రెండు కార్లు , రెండు ఇల్లు, ఉన్నాయని , విదేశీ ట్రిప్పులు, లగ్జరీ వస్తువులతో పేదల ప్రాణాలు బలితీసుకుని తను సంపాదిస్తున్నదంటూ నెటిజన్లు ఆరోపిస్తున్నారు. జ్యోతిని అరెస్ట్ చేసి అస్తులు స్వాధీనం చేసుకుని, బెట్టింగ్ బాధిత కుటుంబాలకు పంచాలని అన్వేష్ తో పాటు పలువురు నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

**టాప్ యాంకర్లకు కూడా లేని ఆదాయం**

సుమ లాంటి టాప్ యాంకర్లు ఎంతో కష్టపడుతూ, ప్రజలను ఎంటర్ టైన్ చేస్తూ నిర్విరామంగా ప్రజల కళ్ళముందు కనబడుతూ కష్టపడ్డా.. రాని సంపాదన జ్యోతక్క ఏ షోలు చేయకుండా, ఎక్కడా కనబడకుండా సంపాదించడానికి ఈ బెట్టింగ్ యాప్ ల దందానే కారణమని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. నిజాయితీగా పనిచేసే యాంకర్లను ఎవరూ పాయింట్ అవుట్ చేయరని, కానీ ఇలా అడ్డదారులు తొక్కేవారిని ఉపేక్షించవద్దని నెటిజన్లు కోరుతున్నారు.

**అంతర్జాతీయ స్థాయిలో మాఫియా**

ఈ బెట్టింగ్ యాప్ లు, ప్రమోటర్లను ఆకర్షించడం వెనుక అంతర్జాతీయ స్థాయిలో మాఫియా ఉందని, ఈ సెలబ్రిటీల ద్వారా ఊహించని విధంగా చిన్న చిన్న గ్రామాల్లో కూడా బెట్టింగ్ యాప్ లు డౌన్ లోడ్ చేసుకుని గుల్లయిన వారు వేలమంది ఉన్నట్లు ఆధారాలు లభ్యమవుతున్నాయి. మిడిల్ క్లాస్ భార్యాభర్తలు, తనతో కలిసి పనిచేసిన ఏ ఒక్కరు కూడా ఇలా అనూహ్యంగా అమాంతంగా ఎదగని స్థితిలో శివజ్యోతి ఎదుగుదల వెనుక ఈ మామాజూదమే కారణమని చెబుతున్నారు. వారానికో డొమస్టిక్ టూర్..నెలకో ఇంటర్నేషనల్ టూర్ ఇంకా ప్రతీదీ లగ్జరీ మెటీరియల్.. ఇలా కొనడం వెనుక బెట్టింగ్ దందా, ఇంటర్నేషనల్ మాఫియానే కారణమన్న ఆరోపణలున్నాయి. ఆమె కొన్న కారు ఎంతమంది ప్రాణాలు తీసిందో, ఆమె ఇల్లు ఎన్ని శవాల మీద కట్టారో, ఆమె ఫామ్ హౌస్ ఎన్ని తల్లుల కడుపు కోతో... అంటూ నెటిజన్లు తీవ్రస్థాయిలో ఫైరవుతున్నారు. రేవంతన్న మీరే ఈ దారుణాల ఆటకట్టించాలి అంటూ నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# పత్తి రైతులకు కొత్త భారం

## విత్తన ధరల పెంపుతో పత్తి సాగుపై ప్రభావం

### ఖమ్మం రైతులకు రూ.5కోట్ల నష్టం, ఐదేళ్లలో రూ.171 మేర పెరిగిన విత్తన ధర

**ఖమ్మం మహా :** పత్తి రైతులకు మరోసారి కేంద్ర ప్రభుత్వం చేదు అనుభవాన్ని అందించింది. ఇప్పటికే మార్కెట్ లో తగిన ధరలు దక్కక తీవ్రంగా నష్టపోతున్న రైతులకు, బీటీ2 పత్తి విత్తన ధర పెంపు మరింత గుదిబండిగా మారింది. రూ. 864 నుండి రూ. 901కి పెంచిన విత్తన ధర వల్ల ఒక్కో ప్యాకెట్ పై రూ. 37 అదనపు భారం పడనుంది. ఖమ్మం జిల్లాలోనే 5 లక్షల ఎకరాల్లో పత్తి సాగుతో ఉన్న రైతులకు రూ. 5 కోట్లకు పైగా అదనపు ఖర్చు అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి ప్యాకెట్లకు రూ. 74 కోట్ల భారం మోసే పరిస్థితి. గత ఐదేండ్లలో వరుసగా కేంద్రం ధరలను పెంచుతూ ఒక్కో ప్యాకెట్ పై రూ. 171 మేర అదనపు భారాన్ని మోపింది. విత్తన ఖర్చు, ఎరువుల ధరల పెరుగుదల, తక్కువ మద్దతు ధరలతో రైతుల పరిస్థితి మరింత దిగజారిపోతోంది.



**పత్తి రైతులకు కేంద్రం మరొక దెబ్బ**

దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. విత్తన ధరల పెంపుతోపాటు ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదల రైతులపై భారాన్ని మోపుతోంది. ఇప్పటికే మార్కెట్ లో సరైన మద్దతు ధర దక్కని పరిస్థితిలో, విత్తన ధరలు పెరగడం రైతుల పరిస్థితిని మరింత దిగజారుస్తోంది.

**ఖమ్మం జిల్లాకు భారీ భారం**

ఖమ్మం జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతోంది. ప్రతి ఎకరానికి రెండు ప్యాకెట్ల చొప్పున 11 లక్షల విత్తన ప్యాకెట్ల అవసరం ఉంటుంది. తాజా పెంపుతో ఈ జిల్లాలోని రైతులపై రూ. 5 కోట్ల అదనపు ఖర్చు పడనుంది. పెట్టుబడులు పెరిగిపోతుండటంతో, పత్తి సాగును కొనసాగించాలా, వద్దా అనే దశలోకి రైతులు వెళ్తున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న భారం**

తెలంగాణలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగనుంది. ప్రతి ఎకరానికి రెండు ప్యాకెట్ల చొప్పున లెక్కిస్తే, మొత్తం కోటి విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. తాజా ధర పెంపుతో 2 కోట్ల ప్యాకెట్ల కొనుగోలుకు రైతులకు రూ. 74 కోట్ల అదనపు భారం పడనుంది.

**ఐదేండ్లలో పెరిగిన విత్తన ధర.**

గత ఐదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం బీటీ2 పత్తి విత్తన ధరలను క్రమంగా పెంచుతూ వస్తోంది. ఈసారి పెంపుతో కలిపి ఒక్కో ప్యాకెట్ పై రూ. 171 అదనపు భారం పడింది. రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా ధరలను పెంచడం వ్యవసాయాన్ని మరింత భారంగా మారుస్తోంది. రైతులు కేంద్ర ప్రభుత్వాన్ని వెంటనే ఈ నిర్ణయాన్ని సమీక్షించాల్సిందిగా కోరుతున్నారు. రైతుల నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతుల కష్టాలను ప్రభుత్వం గమనించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# జోగులాంబ అమ్మవారికి భారీ కానుక

**మహా :** ఐదో శక్తిపీఠమైన మహిమగల జోగులాంబ అమ్మవారికి బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల బృందం బంగారు కిరీటాన్ని బహూకరించింది. కోటి 60 లక్షల 10 వేల 501 రూపాయలు విలువ చేసే 1.587 కిలోల బంగారు కిరీటాన్ని జోగులాంబ ఆలయం ఎండోమెంట్ ఆఫీసర్ పురేందర్, ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ధర్మకర్తలకు అందజేశారు. బంగారు కిరీటంపై బల్లి, తేలు, గుడ్లగూబ, కపాలంతో కూడిన ప్రతిమలున్నాయి. ప్రత్యేక పూజల అనంతరం బంగారు కిరీటాన్ని అమ్మవారికి అలంకరించారు. బంగారు కిరీటాన్ని అమ్మవారికి బహుమతిగా తీసుకువచ్చిన భక్తులకు ఆలయ పూజారులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో గణపతి పూజ, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని అధికారులు, ధర్మకర్తల సమక్షంలో జోగులాంబ అమ్మవారికి బంగారు కిరీటం బహుకరించారు.



# ఫిలిప్పీన్స్ కు తెలంగాణ బియ్యం

## కాకినాడ పోర్టుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మహా :** తెలంగాణలో పండిన బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేస్తున్నారు. అందులో భాగంగా 12,500 టన్నుల బియ్యం తొలివిడత కాకినాడ పోర్ట్‌నుంచి షిప్‌లో బయలుదేరుతున్నాయి. సోమవారం సివిల్ సప్లైయ్స్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జెండా ఊపి షిప్‌ను ప్రారంభించారు. ఎంటీయూ 1010 రకం ముడి బియ్యాన్ని ఫిలిప్పీన్స్ కి ఎగుమతి చేయడానికి తెలంగాణ సర్కార్ ఒప్పందం చేసుకుంది. ఎనిమిది లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. తొలి విడతగా 12, 500 టన్నులు బియ్యం కాకినాడ పోర్టు నుంచి షిప్ ద్వారా పంపించడానికి లోడింగ్ చేయనున్నారు. అయితే, సోమవారం బియ్యంతో ఆ షిప్ బయలు దేరనుంది. ఫిలిప్పీన్స్ కి బియ్యం లోడ్ తో వెళ్తున్న షిప్‌ను జెండా ఊపి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రెండో విడతలో మరో 12,500 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు సివిల్‌సప్లయ్ డిపార్ట్‌మెంట్ తాజాగా నిర్ణయం తీసుకోగా జిల్లాల వారీగా టార్గెట్ పెట్టలేదు. అయితే 2022- 23 యాసంగి సీజన్‌లో టెండర్ వడ్లకు సంబంధించిన మిల్లులకు అప్పగించాల్సిన బకాయిలపై లెక్కలు తీస్తున్నారు. జిల్లాల వారీగా ఎంత పంపాలనే టార్గెట్ ఇంకా నిర్దేశించలేదు. గతేడాది రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫిలిప్పీన్స్ అధికారులతో బియ్యం ఎగుమతిపై చర్చించారు. ఇవి పూర్తి కాగానే జిల్లాల వారీగా కేటాయింపు జరుగుతాయని సివిల్‌సప్లై అధికారులు తెలిపారు.





# స్పెషల్ ఫ్లైట్ లో ముంబైకి కొడాలి నాని

**మహా :** ఏపీ మాజీ మంత్రి కొడాలి నాని ఆరోగ్యంపై వైద్యులు కీలక సూచన చేసారు. కొంత కాలంగా గుండె సంబంధిత సమస్యతో నాని బాధ పడుతున్నారు. గత వారం ఛాతీలో నొప్పితో హైదరాబాద్ లోని ఏఐజీ ఆస్పత్రిలో నాని చికిత్స తీసుకున్నారు. గుండె సంబంధిత పరీక్షలు చేయగా మూడు కవాటాల్లో సమస్య ఉన్నట్లు గుర్తించారు. తొలుత స్టంట్స్ వేయాలని భావించినా.. మూడు వాల్స్ లో బ్లాకులు ఉండటంతో సర్జరీ అవసరమని నిర్ధారించారు. దీంతో, ఇప్పుడు కొడాలి నానిని ప్రత్యేక ఫ్లైట్ లో ముంబాయికి తరలిస్తున్నారు. మాజీ సీఎం జగన్ వైద్యులతో మాట్లాడిన సమయంలో వెంటనే సర్జరీ చేయించాలని సూచించారు. తొలుత హైదరాబాద్ లోనే ఈ సర్జరీ చేయించాలని కొడాలి నాని కుటుంబ సభ్యులు భావించారు. అయితే, వైద్యులతో జగన్ మాట్లాడిన తరువాత ముంబాయిలోని ఏసియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ లో సర్జరీ చేయించాలని నిర్ణయించారు. గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ కు సైతం ఇదే తరహా సమస్య రాగా ముంబాయిలోనే సర్జరీ చేయించుకొని కోలుకున్న విషయం ప్రస్తావనకు వచ్చింది. ఇప్పటికే నాని కుటుంబ సభ్యులు వైద్య పరీక్షల రిపోర్ట్స్ తో ముంబాయిలోని వైద్యులతో సంప్రదింపులు జరిపారు. వారి సూచన మేరకు అక్కడ ఆస్పత్రిలో చేర్చాలని నిర్ణయించారు. బుధవారం నానికి సర్జరీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నానిని తరలిస్తున్న ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ లో గుండె సంబంధిత సమస్యల పరిష్కారానికి పేరుంది. అక్కడ ఆయనకు గుండె సర్జరీ నిపుణులు డాక్టర్ పాండా బైపాస్ సర్జరీ చేయనున్నారు. గతంలో డాక్టర్ పాండా దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ , లాలూ ప్రసాద్ యాదవ్, కొనకళ్ల నారాయణ , రఘురామకృష్ణంరాజులకు ఆయనే బైపాస్ సర్జరీ చేశారు. కాగా, కొడాలి నాని ఆరోగ్యం పై మాజీ సీఎం జగన్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. సర్జరీ తరువాత రెండు నెలలు కొడాలి నాని పూర్తిగా విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. దీంతో, కొడాలి నాని ఆరోగ్యం పై ఆందోళన వద్దని పార్టీ శ్రేణులు.. అభిమానులకు కుటుంబ సభ్యులు సూచిస్తున్నారు.

# ఔటర్‌పై పెరిగిన టోల్ ఛార్జీలు

**మహా :** ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీలను పెంచారు. పెరిగిన టోల్ ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. కారు, జీపు, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.10 పైసలు చొప్పున పెంచారు. దీంతో ఈ ఛార్జీ ప్రస్తుతం రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. ఇక మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు రూ.3.77 పైసల నుంచి రూ.3.94కు పెంచారు. డబుల్ యాక్సిల్ బస్సులకు కి.మీకు రూ.6.69 నుంచి రూ.7కు వరకు పెంచారు. ఓఆర్ఆర్‌పై ప్రయాణించే హెవీ వెహికల్స్‌కు కి.మీకు రూ.రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ప్రస్తుతం ఓఆర్ఆర్‌పై ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ ఛార్జీలు వసూలు చేస్తోంది. ఛార్జీల పెంపుతో వాహనదారులపై అదనపు భారం పడనుంది.

**హైదరాబాద్‌విజయవాడ హైవేలో తగ్గిన టోల్ ఛార్జీలు**

హైదరాబాద్‌విజయవాడ హైవేపై టోల్ ఛార్జీలను జాతీయ రహదారుల సంస్థ (ఎన్ హెచ్ఏఐ) తగ్గించింది. చౌటుప్పల్ దగ్గరలోని పంతంగి టోల్ ప్లాజా, కేతేపల్లి దగ్గరలోని కొర్లపహాడ్ టోల్ ప్లాజా, ఏపీలోని చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద టోల్ ఛార్జీలు తగ్గించారు. పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లపై టోల్ ఛార్జీలు రూ.15 తగ్గించారు. రెండు వైపులా కలిపి రూ. 30 తగ్గుతుంది. తేలికపాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు రూ.25, రెండు వైపులా రూ.40 తగ్గింది. బస్సులు, లారీలు మరియు ట్రక్కులకు ఒకవైపు రూ.50, రెండువైపులా రూ.75 తగ్గించారు. కొర్ల పహాడ్ టోల్ ప్లాజా వద్ద కొత్త ఛార్జీల ప్రకారం కార్లు, జీపులు, వ్యాన్ వంటి వాహనాలకు ఒకవైపు రూ. 120, రెండు వైపులా రూ. 180, చిల్లకల్లు టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.105, రెండువైపులా రూ.155 వసూలు చేస్తారు. చిన్న బస్సులు, చిన్న సరుకు రవాణా వాహనాలకు పతంగి టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.125, రెండువైపులా రూ.190, కొర్లపహాడ్ టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.195, రెండువైపులా రూ.295, చిల్లకల్లు టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.165, రెండువైపులా రూ.250 వసూలు చేస్తారు. బస్సులు, ట్రక్కులకు పంతంగి టోల్ ప్లాజా వద్ద ఒకవైపు రూ.265, రెండువైపులా రూ.395, కొర్ల పహాడ్ టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.410, రెండువైపులా రూ.615, చిల్లకల్లు వద్ద ఒకవైపు రూ.350, రెండువైపులా రూ.520 వసూలు చేస్తారు. వాణిజ్య వాహనాలకు పతంగి టోల్ ప్లాజా వద్ద ఒకవైపు రూ.290, రెండువైపులా రూ.435 వసూలు చేయనున్నారు. కొర్లపహాడ్ టోల్ ప్లాజాలో ఒకవైపు రూ.450, రెండువైపులా రూ.675, చిల్లకల్లు వద్ద ఒకవైపు రూ.380, రెండువైపులా రూ.570 వసూలు చేయనున్నారు. అర్ధరాత్రి నుంచి (మార్చి 31) ఈ ఛార్జీలు అమల్లోకి వచ్చాయి.

# శ్రీరామనవమి శోభాయాత్ర అనుమతికి దరఖాస్తు చేయం

**మహా :** విక్కీ కౌశల్, రష్మిక నటించిన చిత్రం 'ఛావా'. ఛత్రపతి శివాజీ కుమారుడు శంబాజీ మహరాజ్ జీవితం ఆధారంగా ఈ మూవీ తెరకెక్కింది. భారీ హిట్‌ని సొంతం చేసుకున్న ఈ చిత్రం హిందీతో పాటు తెలుగు సహా పలు భాషల్లో ప్రేక్షక ఆదరణ పొందింది. అయితే ఈ చిత్రం రిలీజ్ అయిన నాటి నుంచి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి అంశం దేశ వ్యాప్తంగా వివాదానికి తెరలేపింది. ఈ క్రమంలోనే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఔరంగజేబ్ సమాధిని కూల్చి వేస్తామని, సముద్రంలో పడేస్తామని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. అవసరమైతే మహారాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ హిందువులు వెళతారన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయిన తర్వాత ఔరంగజేబ్, బాబర్ వారసులు ఆందోళనకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అజెండాలో భారత్‌ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని రాజాసింగ్ కోరారు. వచ్చే ఎన్నికలు హిందూ దేశ భవిష్యత్తు, కాశీ, మధుర అంశాలపై ఆధారపడతాయని చెప్పారు. గత ఏడాది శ్రీరామనవమి శోభాయాత్రకు పోలీసులు అనుమతిని నిరాకరించారని, ఎంఐఎం ఆదేశాలతోనే ఇలా జరిగిందని మండిపడ్డారు. శోభాయాత్రకు ఈసారి దరఖాస్తు కూడా చేయలేదని చెప్పారు. 'ఛావా' చిత్రంలో శంభాజీ మహరాజ్.. మొగలులతో చేసిన




యుద్ధం, మరాఠా సామ్రాజ్యాన్ని ఏకతాటిపైకి తెచ్చిన సన్నివేశాలు ఆడియన్స్‌కి గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అలానే క్లైమాక్స్‌లో ఔరంగజేబు చేతిలో శంభాజీ నరకం చూసిన సన్నివేశాలు చూసి ఆడియన్స్ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మించారు. ఈ సినిమాపై కామన్ ఆడియన్స్ నుంచి రివ్యూవర్ల వరకూ ఎంతో మంది సెలబ్రెటీల నుంచి రాజకీయ నాయకుల వరకూ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ సినిమాని మెచ్చుకున్నారు.

# బెట్టింగ్స్ యాప్స్ వ్యవహారంపై సిట్ ఏర్పాటు

**మహా :** బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీ చేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. సిట్ బృందంలో ఐజీ రమేశ్‌తో పాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్ ఉన్నారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఇప్పటికే పంజాగుట్టతో పాటు సైబరాబాద్, మియాపూర్ పీఎస్‌లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను కూడా ప్రభుత్వం సిట్‌కు బదిలీ చేసింది. దీనిపై 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని సిట్‌కు డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్వ్యూలు, సరదా వీడియోలతో సోషల్ మీడియాలో ఫాలోవర్లను పెంచుకుంటున్న ఇన్‌ఫ్లూయెన్సర్లు పాపులారిటీ తెచ్చుకుంటున్నారు. వీరి కంటెంట్ నచ్చి ఎక్కువ మంది ఫాలో అవుతుంటారు. దీన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లకు ప్రచారం చేయడం సమస్యగా మారుతోంది. వీరిని ఫాలో అవుతున్న సామాన్య ప్రజలు బెట్టింగ్స్ పెట్టి డబ్బులు పోగొట్టుకుంటున్నారు తెలంగాణ ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌పై గతంలోనే నిషేధం విధించింది. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడినా ప్రోత్సహించినా శిక్షార్హులు అవుతారు. ఆన్‌లైన్, సోషల్ మీడియాలో బెట్టింగ్‌కు ప్రచారం కల్పించడం, వాటిని ప్రోత్సహించడం నిషేధం. ఈ నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేస్తే వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 కింద కేసులు నమోదు చేస్తారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. మియాపూర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్‌లో నమోదైన ఈ కేసులు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. రాష్ట్రంలో నిషేధం ఉన్న ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ ప్రముఖులు, బుల్లితెర నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూఎన్సర్లు కేసుల్లో నిందితులుగా ఉంటడమే ఇందుకు కారణం. అయితే కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు న్యాయ సలహా తీసుకుని చర్యలు తీసుకుంటున్నారు.

## ఢిల్లీ బాట పట్టిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, మహా :** తెలంగాణ లో బీసీ ల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఏప్రిల్ 2 వ తేదీ ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నా కి పిలుపునివ్వగా, ఢిల్లీలో బీసీ సంఘాల మహాధర్నా లో పాల్గొని కాంగ్రెస్ అగ్రనేతలు సంఘీభావం తెలిపే అవకాశముంది. ఏఐసీసీ అగ్రనేత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఇతర మంత్రులు,బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్,బీర్ల ఐలయ్య,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి , ఈర్లపల్లి శంకరయ్య , అన్ని రాజకీయ పార్టీల నేతలు , ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఈ ధర్నాకు హాజరయ్యే అవకాశాలున్నాయి. తెలంగాణ శాసన సభలో ఇటీవల బీసీ లకు రాజకీయ ,విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చేసిన చట్టాన్ని 9 వ షెడ్యూల్ చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను , వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలు చెప్పి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ మంత్రుల బృందం కోరనుంది. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లు కు తెలంగాణ కాంగ్రెస్ బృందం మద్దతు కోరనుంది.

## ఆ 400 ఎకరాలు అమ్మడమే సర్కారు లక్ష్యం

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు బీఆర్ఎస్ నేత కేటీఆర్ తో భేటీ అయ్యారు. సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో హెచ్ సియు భూముల ఇష్యూపై విద్యార్థులతో కేటీఆర్ చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం 400 ఎకరాలు అమ్మి.. రూ.30 వేల కోట్లు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నదని ఆరోపించారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పండుగ వేళ కోర్టుకు సెలవులు అని.. అందుకే అర్ధరాత్రి మెషీన్లు, వందల సంఖ్యలో పోలీసులను పంపి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరాచకం చేస్తున్నదని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీలో 45 వేల ఎకరాలు ఉండగా.. ఈ 400 ఎకరాల మీద ఎందుకు అంత కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

## ఇది జోక్ కాదు.. అమెరికాకు మూడోసారి అధ్యక్షుడిని అవుతా

**మహా :** అమెరికా అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను మూడోసారి బాధ్యతలు చేపట్టడాన్ని ఆయన తోసిపుచ్చలేదు. ఈ విషయంలో జోక్ చేయడం లేదని స్పష్టంచేశారు. అయితే దీనిపై ఇప్పుడే ఆలోచించడం తొందరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన ఓ ఛానల్ ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'చాలా మంది ప్రజలు మూడోసారి ఎన్నిక కావాలని నన్ను కోరుతున్నారు. అయితే దానికి ఇంకా చాలా సమయముందని వారికి చెప్పా. దానిపై ఆలోచించడం తొందరపాటు అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఇప్పుడు నేను ప్రస్తుత పరిస్థితులపై దృష్టి సారించా' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, మరోసారి అధికారం చేపడతారా అని ఇంటర్వ్యూలో ప్రశ్నించగా, తనకు పని చేయడం ఇష్టమని పేర్కొన్నారు.

## ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

**మహా :** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ సోమవారం కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి అంగుళం భూమి కూడా లేదని స్పష్టం చేసింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. 400 ఎకరాలు అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీజీఐఐసీ వెల్లడించింది. ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేసింది. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యతకు ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉందని టీజీఐఐసీ స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని పేర్కొన్నారు. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారులని, తమ ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. టీజీఐఐసీ విజ్ఞప్తి మేరకు శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచె గచ్చిబౌలి సర్వే నెంబర్ 25లోని 400 ఎకరాలు కంచ అస్తబల్ పోరంబోకు సర్కారీ (అంటే... ప్రభుత్వ భూమి అని) అని నిర్ధారించారన్నారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకుగానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారని వివరించారు. 2022, సెప్టెంబరు 14న జారీ చేసిన జీవో నంబర్ 571, రెవెన్యూ (అసైన్1) డిపార్ట్ మెంట్ ప్రకారం భూ కేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఐ అండ్ సీ విభాగం 2024, జూన్ 19న సూచించిందన్నారు. ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించి ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసిందని, ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టీజీ ఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారన్నారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024, జులై 1వ తేదీన టీజీఐఐసీకి అప్పగించారని వివరించారు. కొన్ని మీడియాల్లో తప్పుడుగా వస్తున్నట్లు అటవీ భూమిగా లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అధికారులతో సమన్వయంతోనే హద్దుల గుర్తించడం జరిగిందన్నారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024, జులై 04వ తేదీన లేఖ రాశామని, తమ అధికారుల బృందంతో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌ను 2024, జులై 7వ తేదీన వ్యక్తిగతంగా కలిసి తమ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఆయనకు వివరించామని కూడా తెలిపారు. రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024, జులై 19న యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారన్నారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవని పేర్కొన్నారు.

## చంద్రబాబు ఆలోచనలు అద్భుతం

**ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు**

**సోషల్ మీడియా పోస్ట్**

**అరకు కాఫీ కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి చంద్రబాబు సంతోషిస్తారని వ్యాఖ్య**

**పారిస్‌లో అరకు కాఫీ స్టాల్ పై కూడా వ్యాపారవేత్త ట్వీట్**

**మహా :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇక మార్చి 29న కూడా ఆనంద్ మహీంద్రా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

### ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ లో..

## మావోయిస్టు అగ్రనేత రేణుక మృతి





**హైదరాబాద్, మహా :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో కొందరు మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా దళాల చేతిలో హతమైన వారిలో మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్లో రేణుక డెడ్ బాడీని స్వాధీనం చేసుకున్నామని ధృవీకరించారు. అమెపై రూ. 45 లక్షలు రివార్డ్ (ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ. 25 లక్షలు మరియు తెలంగాణ ప్రభుత్వం రూ. 20 లక్షలు) ఉందని తెలిపారు.

**రేణుక మూడుదశాబ్దాలుగా..**

ఎన్ కౌంటర్లో మరణించిన మావోయిస్టు అగ్రనేత రేణుక అలియాస్ భానుది వరంగల్ జిల్లా జనగాం లోని దేవరుప్పుల మండలం కడివెండి గ్రామం. ఎల్ఎల్‌బీ చదివిన ఆమె..1996లో నక్సల్ సంస్థలో చేరి ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్ జడ్ సిఎం కృష్ణ అన్నతో కలిసి పనిచేసింది. 2003లో డివిసిఎంగా పదోన్నతి పొందారు. 2006లో సౌత్ బస్తర్‌లో సిసిఎం దుల్లా దాదా అలియాస్ ఆనంద్‌తో కలిసి పనిచేశారు. 2013లో మాడ్ ప్రాంతానికి వచ్చి ఎస్ జడ్ సిఎం రామన్నతో కలిసి పనిచేశారు. 2020లో కరోనా కారణంగా రామన్న మరణించిన తర్వాత.. సెంట్రల్ రీజినల్ బ్యూరో ప్రెస్ టీం ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. నక్సల్ సంస్థ తరపున పత్రికా ప్రకటనలను జారీ చేసేది రేణుక. ప్రభాత్, మహిళా మార్గం, అవామి జంగ్, పీపుల్స్ మార్చ్, పోడియారో పోల్లో, ఝంకార్, సంఘర్షర్ మహిళా, పితురి, మిడంగూర్, భూమ్కల్ సందేశ్ వంటి వివిధ పత్రికలను ముద్రించి ప్రచురించేది. 2005లో సెంట్రల్ కమిటీ సభ్యుడు శాఖమూరి అప్పారావు అలియాస్ రవితో వివాహం జరిగింది. అతను 2010 నల్లమల్ల ఎన్ కౌంటర్ (ఆంధ్రప్రదేశ్)లో మరణించాడు. ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలుగా ఉన్నారు రేణుక. ఈ క్రమంలోనే తాజాగా దంతెవాడబీజాపూర్ సరిహద్దు ప్రాంతాలలోని నెల్గోడ, ఇకెలి, బెల్నార్ గ్రామాల మధ్య ఉన్న అటవీ కొండలలో జరిగిన ఎన్ కౌంటర్లో సాయుధ బలగాల కాల్పుల్లో రేణుక మరణించారు. రేణుక మృతితో మావోయిస్టు పార్టీతో పాటు ఆమె స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గడిచిన మూడు నాలుగు నెలల్లో దాదాపు 200 మంది మావోయిస్టులను మట్టుబెట్టారు. ఇందులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు సైతం ఉన్నారు. చలపతి, సుధాకర్, రేణుక వంటి అగ్ర నాయకుల మృతితో మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బలు తగులుతున్నాయి.

## యువతిపై సామూహిక అత్యాచారం

**ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**పరారీలో మరో ఇద్దరు**

**నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకున్న ఘటన**

**మహా :** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో దైవదర్శనానికి వచ్చిన ఓ వివాహితపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితులను ఊర్కొండపేట గ్రామానికి చెందిన 8 మంది యువకులుగా పోలీసులు గుర్తించారు. వీళ్లలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఉర్కొండపేట గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఉంది. అయితే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన బంధువుతో కలిసి శనివారం మొక్కులు తీర్చుకోవడానికి ఈ ఆలయానికి వచ్చింది. దైవదర్శనం చేసుకున్న తర్వాత రాత్రి అక్కడే ఉండేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే యువతి కాలకృత్యాల కోసం సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్లింది. అక్కడ మాటువేసిన కొందరు యువకులు ఆమెను వెంబడించారు. ఆమె వెంట వచ్చిన బంధువుపై కూడా దాడి చేసి చేతులు కట్టేశారు. ఆ తర్వాత బలవంతంగా సమీపంలో ఉన్న గుట్ట ప్రాంతంలోకి తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారం చేసినట్లు తెలిసింది. నిందితులను ఊర్కొండపేట గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులుగా పోలీసులు గుర్తించారు. వీళ్లలో ఆరుగురుని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

## హెచ్ సీఏపై సీఎం సీరియస్



**మహా :** సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. హెచ్ సీఏ వైఖరిని తప్పు పట్టిన సీఎం ఎస్ ఆర్ హెచ్ ను వేధించవచ్చని ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి హెచ్ సీఏ పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఫ్రీ టికెట్ల విషయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్) వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) మధ్య వైరం నెలకొంది. ఫ్రీ పాసుల కోసం తమను హెచ్ సీఏ వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. అంతేకాకుండా దీంతో హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు హెచ్ సీఏకు ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధి లేఖ రాశారు. హెచ్‌సీయూ అధ్యక్షుడు జగన్మోహన రావు ఫ్రీ టికెట్స్ కోసం తమను వేధిస్తున్నారంటూ లేఖలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికే పది శాతం టికెట్లు ఇస్తున్నామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. టికెట్ల కోసం బెదిరిస్తూ మ్యాచ్‌కు ముందు కార్పొరేట్ బాక్స్‌లకు తాళం వేశారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. ఐపీఎల్ కోసం స్టేడియం అద్దె మొత్తం చెల్లిస్తున్నా హెచ్ సీఏ పెత్తనం చేయాలని చూస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అపెక్స్ కౌన్సిల్‌తో చర్చలకు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కోరింది. చర్చలు సఫలం కాకపోతే బీసీసీఐతో చర్చించి వేదికను మార్చుకుంటామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో హెచ్ సీఏ వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సీఎం రేవంత్ రెడ్డి అసలు వివాదంపై ఆరా తీశారు. ఎస్ఆర్ హెచ్ వర్సెస్ హెచ్ సీఏ ల మధ్య ఎందుకు వివాదం మొదలైందన్న విషయంపై అధికారుల నుంచి వివరాలను రాబట్టారు. అంతే కాకుండా ఆరోపణలపై వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు విజిలెన్స్ విచారణ జరిపించాలని ఆదేశించారు.

## తెలంగాణకు భారీ పెట్టుబడులు



**హైదరాబాద్, మహా :** తెలంగాణకు భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. మెగా సంస్థలు హైదరాబాద్ కు క్యూ కడుతున్నాయి. సుస్థిరపాలన, ప్రభుత్వ స్నేహపూర్వక విధానాల వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు దిగ్గజ కంపెనీలు ప్రకటిస్తున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి పెట్టుబడి నిర్వహణ కంపెనీలలో ఒకటైన వాన్‌గార్డ్ సంస్థ రాష్ట్రంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దేశంలోనే తొలి కార్యాలయం హైదరాబాద్ లోనే స్థాపించనున్నట్లు వ్యాన్ గార్డు సంస్థ వెల్లడించింది. దీంతో హైదరాబాద్ కార్యాలయంలో 2,300 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ నిపుణులకు అవకాశాలు రానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇవాళ వాన్ గార్డు కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ లో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఆ సంస్థ సీఈవో సలీమ్ రామ్ జీ, సీఐఓ ఐటీ విభాగం ఎండీ నితన్ టాండన్, చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీవాన్ గార్డు ఇండియా ప్రిన్సిపాల్ హెడ్ వెంకటేష్ నటరాజన్, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడుల అంశంపై చర్చించారు.

**గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్ హైదరాద్ : సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాద్ ను గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్ గా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వాన్‌గార్డ్ సంస్థ హైదరాబాద్ లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. వాన్‌గార్డ్‌ను ఎదురులేని హైదరాబాద్ రైజింగ్ దృక్పథంలో చేరడానికి నేను సంతోషంగా ఉన్నానన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా, మేము హైదరాబాద్‌ను ప్రపంచవ్యాప్తంగా జీసీసీ కేంద్రంగా రూపొందిస్తున్నాము. వాన్‌గార్డ్ ఆమోదం మా ప్రపంచ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం చెప్పారు.

**ప్రభుత్వ స్నేహపూర్వక విధానాల వల్లే : వాన్‌గార్డ్ సీఈవో సలీం రామ్ జీ**

వాన్ గార్డు సీఈవో సలీం రామ్ జీ మాట్లాడుతూ ప్రభుత్వ సానుకూల స్రేహపూర్వక విధానాల వల్లే తమ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ ను ఎంచుకున్నామని తెలిపారు. హైదరాబాద్ లో అన్ని రకాల నిపుణులు ఉన్నారని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి ఇంజనీర్లను వెంటనే నియమించుకోవాలని చూస్తామని తెలిపారు.

## భరించలేని ఉక్కపోత

**మహా :** రాష్ట్రంలో భిన్న వాతావరణం చోటు చేసుకుంటుంది. గతానికి భిన్నంగా విపరీతమైన చెమట, జిడ్డు చిరాకు తెప్పిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి నెల ముగియటంతో ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రం అంతా ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. ఇంకా రెండు రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో 16 జిల్లాలలో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా జగిత్యాల జిల్లా గోధూరులో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. సాధారణం కంటే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రమంతా ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. గాలిలో తేమశాతం పడిపోవడంతో తీవ్రమైన వేడితో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రత ఎంత ఉన్నా, ఉష్ణోగ్రతలు గరిష్టంగా నమోదైనప్పుడు కూడా గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉక్కపోత సమస్య పెద్దగా ఉండేది కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉక్కపోత సమస్య మొదటి నుంచి తీవ్రంగా ఉంది. కానీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా వాతావరణం మారుతుంది. తేమ శాతం పడిపోవడంతో ఒళ్లంతా జిడ్డుగా చిరాకుగా అనిపిస్తుంది.

## వైరా అమ్మాయికి గ్రూప్ వన్ లో 129 వ ర్యాంక్



**మహా :** గ్రూప్ వన్ ఫలితాలలో వైరాకి చెందిన సంగేపు లక్ష్మి సాహితి రాష్ట్రంలో 129 ర్యాంకు, మల్టీ జోన్ 1 లో 69 వ ర్యాంకు సాధించింది. వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంఘపు వెంకటేశ్వర్లు కవిత దంపతులకు కొడుకు, కూతురు ఉన్నారు. రెండో సంతానమైన లక్ష్మీ సాహితీ ఐఏఎస్ లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా హైదరాబాదులో ఉంటూ ఇంటి వద్దనే పట్టుదలతో రోజుకు 12 గంటలు చదువుపై దృష్టి సాధించి గ్రూప్ వన్ లో ర్యాంకు సాధించింది. సంఖ్యపు వెంకటేశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్ గా ఉంటూ వైరాలో నివాసముంటున్నాడు. సంగేపు సాహిత్య ఒకటి నుంచి ఏడువ తరగతి వర వైరా మధు విద్యాలయం, 8 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం రీజోనేస్ ,ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య, డిగ్రీ హైదరాబాద్ నారాయణ ఇంటిగ్రేటెడ్ కళాశాల, పీజీ ఎంఏ ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధం ప్రొఫెసర్ రాంరెడ్డి యూనివర్సిటీలో పూర్తి చేసింది. ఆంధ్ర ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షలకు సెలెక్ట్ అయిన లక్ష్మీ సాహితీ ఇంటర్వ్యూలో సక్సెస్ కాలేక పోయింది. అయినా పట్టుదలతో హైదరాబాదులోనే ఉంటూ ఎలాంటి కోచింగ్ సెంటర్ కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వారు పెట్టిన టెస్ట్ సిరీస్‌లను రాసి పట్టుదలతో ముందుకు సాగింది. హరీష్ అనే ఉపాధ్యాయుడు ఇచ్చిన గైడెన్స్ తనని పట్టుదలగా ముందుకు సాగించాయని భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని తెలిపింది.

EDITORIAL సంపాదకీయం

# 'అలజడి'వెనుక 'గుంటనక్కలు'న్నాయా?



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై జరుగుతున్న విద్యార్థుల నిరసన వెనుక 'గుంటనక్కలు'ఉన్నట్టు అనుమానాలు కలుగుతున్నవి. ఆ 'గుంటనక్కలు' ఎవరో పాఠకులు సులభంగానే అర్థం చేసుకోగలరు. "గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారు. ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నాం..పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే, యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారు.కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారు.ఆ భూమిలో గుంటనక్కలున్నాయి.వాటికి గుణపాఠం చెబుతాం.గచ్చిబౌలిలోని భూములకు,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధం లేదు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటోంది. రోడ్లు, పరిశ్రమలు,ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉన్నది."అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



''పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం జరుగుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ, పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్ఎస్‌కు సంతోషమా? శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయి. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోంది.అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోంది. బీఆర్ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం.అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడుతున్నారు.అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉంది. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదు.''అని కూడా సీఎం రేవంత్ బిఆర్ఎస్ పై అసెంబ్లీలో విరుచుకుపడ్డారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని 400 ఎకరాల అటవీ భూమిని వేలం వేయాలనే రేవంత్ ప్రభుత్వ ప్రణాళికకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసనలు చెలరేగుతున్నవి. నగరంలోని చివరి పచ్చని ప్రదేశాలలో ఒకదానిని, రక్షిత జాతులకు నిలయమైన ముఖ్యమైన పర్యావరణ వ్యవస్థను దెబ్బ తీస్తుందని పర్యావరణవేత్తలు వాదన. అయితే ప్రభుత్వం వేలం ,రాష్ట్ర ఆర్థిక వృద్ధికి మద్దతు ప్రభుత్వం చెబుతోంది. ''ఈ భూములపై సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేవు'' అని హైకోర్టు 2022 జనవరి 6 న తీర్పు ఇచ్చింది. గచ్చిబౌలి ఎన్ జీవో కాలనీ రోడ్డు నిర్మాణం సందర్భంగా తలెత్తిన వివాదంపై ఇచ్చిన తీర్పు అది. 2003 లో క్రీడా అకాడమీ కోసం 500 ఎకరాలను ఐఎంజి భారత్ కు కేటాయించారు. ఆ భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది. 500 ఎకరాలు పోగా మిగతా 1626 ఎకరాల భూమిని తమకు కేటాయించాలని హెచ్.సీ.యూ.కోరింది. దీనిపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. అందులో 159 ఎకరాలను ప్రజా ప్రయోజనాల కోసం రిజర్వు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టాలన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న నిరసనకు భారత రాష్ట్ర సమితి పూర్తి మద్దతు ప్రకటించింది.'రాష్ట్రంలో ఒక రాజకీయ పార్టీకి అలజడి కావాలి.అశాంతి కావాలి. ఆందోళనలు కావాలి. ఉద్రిక్తతలు కావాలి.శాంతి భద్రతలు దెబ్బ తినాలి. పెట్టుబడులు రాకుండా ప్రయత్నించాలి' అనే రీతిలో వ్యవహరిస్తున్నట్టు పరిశీలకులు అంటున్నారు.''400 ఎకరాలు విశ్వవిద్యాలయానికి చెందినవి కాదు.ఈ భూమి ఐఎంజి భారత్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య జరిగిన న్యాయ పోరాటం ఫలితంగా వచ్చింది. ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినది. ఇది విశ్వవిద్యాలయ భూమి కాదని హైకోర్టు డివిజనల్ బెంచ్ తీర్పు ఇచ్చింది" అని యూనివర్సిటీ అఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ డాక్టర్ నిగమ్ స్పష్టం చేశారు. "చాలా ఏండ్ల కిందట ఈ భూమిని విశ్వవిద్యాలయానికి కేటాయించారు, కానీ దానిలోని కొన్ని భాగాలను ఐఐటి హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కోసం తీసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత కూడా విశ్వవిద్యాలయ భూమి పేరుతో నమోదు కాలేదు. 2024 హైకోర్టు తీర్పు ప్రకారం ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదని తేటతెల్లమైనట్టు సెంట్రల్ యూనివర్సిటీ అధికారవర్గాలు తెలిపాయి.

> "సేవ్ సిటీ ఫారెస్ట్" ప్రచారం పేరుతో నిరసనకారులు ఆందోళనలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ చర్య హైదరాబాద్ పర్యావరణానికి వినాశకరమైనదని,జీవవైవిధ్యానికి ప్రమాదం కలిగిస్తుందనే వాదనను బలంగా ముందుకు తీసుకువస్తున్నారు. ఐటీ,తదితర ప్రాజెక్టుల కోసం భూమిని అభివృద్ధిపరచాలన్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంకల్పం.

"సేవ్ సిటీ ఫారెస్ట్" ప్రచారం పేరుతో నిరసనకారులు ఆందోళనలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ చర్య హైదరాబాద్ పర్యావరణానికి వినాశకరమైనదని, జీవవైవిధ్యానికి ప్రమాదం కలిగిస్తుందనే వాదనను బలంగా ముందుకు తీసుకువస్తున్నారు.ఐటీ,తదితర ప్రాజెక్టుల కోసం భూమిని అభివృద్ధిపరచాలన్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంకల్పం. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు యూనివర్సిటీకి చెందినవి కావని సుప్రీంకోర్టు,హైకోర్టు తీర్పులు ఇచ్చినా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారంటే ఖచ్చితంగా రాజకీయ జోక్యం ఉన్నట్టు అర్థమవుతోంది. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించామని ప్రభుత్వం అంటోంది. ప్రభుత్వ వేలం నిలిపివేయాలని విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కూడా లేఖ రాశారు. ఈ లేఖ వెనుక 'గుంట నక్కలు' ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వేలం ప్రక్రియను నిలిపివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కానీ,అదే యూనివర్సిటీలో చదువుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కానీ విద్యార్థుల బృందం కలిసిన దాఖలాలు లేవు. చర్చలు జరపాలన్న ప్రయత్నమూ చేయలేదంటున్నారు. విద్యార్థులు,ఇతర నిరసనకారులు 'జనతా గ్యారేజ్' కు వెళ్లి కేటీఆర్ ను కలవడంలో అర్థమేమిటి? ఒక సమస్య లేదా ఒక వివాదం తలెత్తినప్పుడు వాటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందా? లేక ప్రతిపక్షం పరిష్కరిస్తుందా? అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావించిన 'గుంట నక్కలు' విద్యార్థులను ఉద్దేశించి కాదు. రేవంత్ రాజకీయ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఇతర ల్యాండ్ మాఫియాను ఉద్దేశిస్తూ ఆ మాటలు అన్నట్టుగా కాంగ్రెస్ నాయకుల వాదన.

> చాలా ఏండ్ల కిందట ఈ భూమిని విశ్వవిద్యాలయానికి కేటాయించారు, కానీ దానిలోని కొన్ని భాగాలను ఐఐటి హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియం, ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కోసం తీసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత కూడా విశ్వవిద్యాలయ భూమి పేరుతో నమోదు కాలేదు. 2024 హైకోర్టు తీర్పు ప్రకారం ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదని తేటతెల్లమైనట్టు సెంట్రల్ యూనివర్సిటీ అధికారవర్గాలు తెలిపాయి.

ఈ యూనివర్శిటీని 1974లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో 2,300 ఎకరాల భూమిని కేటాయించారు. పలు విభాగాలకు కేటాయింపులు చేయగా, ప్రస్తుతం 1800 ఎకరాల వరకు భూమి ఉందని లెక్కలు చెబుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం,యూనివర్శిటీ మధ్య ఉన్న భూవివాదానికి కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమి కేంద్రంగా ఉంది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 400 ఎకరాల భూమిని క్రీడా సౌకర్యాల అభివృద్ధి పేరిట ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది.ఐఎంజీ ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలటంతో 2006లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేటాయింపును రద్దు చేసింది. ఇదే విషయంపై ఐఎంజీ హైకోర్టును ఆశ్రయించింది.ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఐఎంజీ ఆశ్రయించింది.అక్కడ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది.రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఈ 400 ఎకరాలను ప్రభుత్వ భూమిగా శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు ధృవీకరించారు. తెలంగాణాలో రెండు అంశాలపై 'ఘర్షణ' జరుగుతోంది.1.భూసేకరణ.2.భూముల విక్రయం.

> "పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుర్కొన్న బాలారిష్టాలు రాసుకుంటే రామాయణమంత! కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలనే చిత్తశుద్ధి లోపించింది. ఫలితంగా ఒకవైపు ఆంధ్రప్రదేశ్ కోటా కు మించి కృష్ణాజలాలను తరలించుకుపోతున్నా మరోవైపు పాలమూరు మోటర్లు మాత్రం ఆన్ కావడం లేదు. రిజర్వాయర్లలో నీటిని నింపుకునే వెసులుబాటు ఉన్నా,చిన్నపాటి పనులు పెండింగ్‌లో పెట్టి ప్రభుత్వం తమాషా చూస్తున్నది". అంటూ ఒక ప్రచారాన్ని బిఆర్ఎస్ ఉధృతం చేస్తోంది.







రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ రెండు అత్యవసర విషయాలు. కేసీఆర్ హయాంలో పరిశ్రమలు,ప్రాజెక్టులు,ఇతర మౌలిక సదుపాయాల కోసం వేలాది ఎకరాల భూములను సేకరించారు. అప్పుడు తెలెత్తని ఘర్షనలు,వివాదాలు,దాడులు, జిల్లా కలెక్టర్లపై ,ఇతర ఉన్నతాధికారులపై హత్యాయత్నాలు రేవంత్ పాలనలో జరుగుతున్నాయంటే 'ప్రత్యర్థి రాజకీయ శక్తులు' ఎంత చురుగ్గా,క్రియాశీలంగా పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. ''పదేళ్ల మీ హయాంలో భూసేకరణ చేయలేదా? మల్లన్నసాగర్ కోసం 10 గ్రామాల ప్రజలను నిండా ముంచలేదా? ఎయిర్ పోర్టు పక్కన ఫార్మాసిటీ కోసం 14 వేల ఎకరాలు సేకరించలేదా? కొడంగల్‌లో భూమి సేకరిస్తే కడుపుమంట,వివక్ష ఎందుకు? నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావించి, భూసేకరణ చేయడానికి వెళ్లిన కలెక్టర్‌పై,ఇతర అధికారులపై బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారు. అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందే.ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే.భూములు కోల్పోయిన వారి బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు.భూములు కోల్పోయే వారికి భూమి రేటును మూడు రెట్లు పెంచి పరిహారంగా ఇస్తాం.అలాగే ప్రతి నిర్వాసిత కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగాలిస్తాం'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.''తన హయాంలో అభివృద్ధి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్న ప్రచారం చేసేందుకు అడుగడుగునా అడ్డు తగులుతూ,కాళ్లలో కట్టెలు పెడుతున్నారు'' అని మార్చి 29 న హుజూర్ నగర్ సభలో రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో విచ్చలవిడిగా జరిగిన భూసేకరణ,భూముల వేలం ప్రక్రియ సజావుగా,శాంతియుతంగా జరిగాయంటే నాటి బిఆర్ఎస్ మంత్రుల 'మేనేజ్ మెంటు స్కిల్' లో భాగమే.'రేవంత్ బృందం'లో అలాంటి నైపుణ్యం ఉన్న వారి కొరత తీవ్రంగా ఉన్నది. అందుకే ఆందోళనా కార్యక్రమాలు,ఉద్రిక్తతలు తలెత్తుతున్నట్టు విశ్లేషకులంటున్నారు. సీనియర్ మంత్రులు భట్టి,శ్రీశర్ బాబు సహా కొందరు సీనియర్ ఐఏఎస్ (కేటీఆర్ భజనమండలిలో లేని వారు?) అధికారులతో ప్రత్యేక కమిటీని నియమించవలసి ఉన్నది. భూసేకరణ అంశాల్లో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించి,బిఆర్ఎస్ కుట్రలను తిప్పిగొట్టి,ప్రజల్లో సానుకూల వాతావరణం ఏర్పరచడానికి గాను తగిన సిఫారసులను ఆ కమిటీ చెయ్యవలసి ఉంటుంది. రేవంత్ ప్రభుత్వంపై 'నెగెటివ్' రాకుండా పలు చర్యలు తీసుకోవలసి ఉన్నది. కేసీఆర్ హయాంలో భూసేకరణకు అవలంబించిన పద్ధతులు ఐఏఎస్ అధికారులకు తెలుసు. అలాంటి సూచనలు సీఎం రేవంత్‌కు వారెందుకు ఇవ్వడం లేదు.సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములుగా కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికీ 'ప్రత్యర్థి' రాజకీయ శక్తులు విజృంభించే అవకాశాలను ముందుగానే అంచనా వేసి ఎందుకు నిలువరించలేకపోతున్నారు.? హైదరాబాద్ నగర పరిసరాల్లో వేలాది ఎకరాల భూములను 'రాష్ట్ర ఖజానా' కోసం పుట్నాలలాగా కేసీఆర్ హయాంలో ఎలా అమ్మగలిగారు? హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు అప్పుడూ వారే ఉన్నారు. ఇప్పుడూ వారే ఉన్నారు.మరి లోపం ఎక్కడున్నదో సీఎం సమీక్షించుకోవలసి ఉన్నది. కాగా ''పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు ఎదుర్కొన్న బాలారిష్టాలు రాసుకుంటే రామాయణమంత! కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలనే చిత్తశుద్ధి లోపించింది. ఫలితంగా ఒకవైపు ఆంధ్రప్రదేశ్ కోటా కు మించి కృష్ణాజలాలను తరలించుకుపోతున్నా మరోవైపు పాలమూరు మోటర్లు మాత్రం ఆన్ కావడం లేదు. రిజర్వాయర్లలో నీటిని నింపుకునే వెసులుబాటు ఉన్నా,చిన్నపాటి పనులు పెండింగ్‌లో పెట్టి ప్రభుత్వం తమాషా చూస్తున్నది''. అంటూ ఒక ప్రచారాన్ని బిఆర్ఎస్ ఉధృతం చేస్తోంది.

''రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు సీఎంగా పనిచేసే అవకాశం కేసీఆర్‌కు వచ్చింది. కానీ, ఆయన ఈ ప్రాంత అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదు.జూరాల,కల్వకుర్తి,నెట్టెంపాడు,కోయిల్‌సాగర్,భీమా,పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రాంత బిడ్డగా ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత నాపై ఉంది.కృష్ణమ్మ తలాపున పారుతున్నా మక్తల్, నారాయణపేట,కొడంగల్ ప్రజలకు చుక్క నీరు అందడం లేదు.కేసీఆర్ హయాంలో వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నప్పుడు మేము ఏడవలేదు. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేస్తుంటే కొంతమంది దుర్మార్గులు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు'' అని గతంలో మహబూబ్ నగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.తాము చేయనివి చేసినట్టు,తమ వల్లనే తెలంగాణ సస్యశ్యామలం అయిందని ప్రాపగాండా చేయడంలో బిఆర్ఎస్ నేతలు సిద్ధహస్తులన్న సంగతి అందరికీ తెలుసు.ఎలాగూ తామే మరో మూడేండ్లలో అధికారంలోకి వస్తున్నందున ఇక కాంగ్రెస్ పార్టీకి,సీఎం రేవంత్ రెడ్డికి ఎలాంటి క్రెడిట్ దక్కకూడదన్నది కేసీఆర్ పథకం. ఉత్తర తెలంగాణపై కేసీఆర్ దృష్టి కేంద్రీకరించినంతగా,దక్షిణ తెలంగాణపై చూపలేదనడానికి ఎస్.ఎల్.బీ.సీ. ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం నిలువెత్తు నిదర్శనం.

> తెలంగాణాలో రెండు అంశాలపై 'ఘర్షణ' జరుగుతోంది. 1. భూసేకరణ.2.భూముల విక్రయం.రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ రెండు అత్యవసర విషయాలు. కేసీఆర్ హయాంలో పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం వేలాది ఎకరాల భూములను సేకరించారు. అప్పుడు తెలెత్తని ఘర్షనలు, వివాదాలు, దాడులు, జిల్లా కలెక్టర్లపై ,ఇతర ఉన్నతాధికారులపై హత్యాయత్నాలు రేవంత్ పాలనలో జరుగుతున్నాయంటే 'ప్రత్యర్థి రాజకీయ శక్తులు' ఎంత చురుగ్గా,క్రియాశీలంగా పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు.




రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ, మహా :** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బొక్కలగడ్డలోని ఈద్గాలో కాజీపేటలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొని ముస్లీం సోదరులు ఎంతో పవిత్రంగా రంజాన్ ఉపావాసదీక్షలు చేసి సోమవారం వీడ్కోలు పలుకుతున్న సందర్భంగా అల్లాహ్ ఎల్లప్పుడూ మీకు ఆయుఆరోగ్యాలు, సుఖ సంతోషాలతో ఎప్పుడూ ఇలా కలిసి మెలిసి ఉండాలని వరంగల్ జిల్లా లో ఉన్న వారంతా హిందూముస్లీం దరూ భాయ్ భాయ్ అనే భావనతో ఉండాలన్నారు.

## 11 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



**నర్సంపేట, మహా :** విశ్వసనీయ సమాచారం మేరకు నర్సంపేటలో పట్టణంలోని సర్వాపురంలో ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ ఐ లు అరుణ్ కుమార్, రవి లు తెలిపారు. సర్వపురానికి చెందిన జంగిలి నరసింహాస్వామి, జన్ను రాజు, బొంకూరి సతీష్, మాసు స్వామి, గంజి రామకృష్ణ, అనంతుల స్వామి, ఈదుల స్వామి, లక్క నరసింహా స్వామి, లక్క రాజు, గుర్రాల వెంకన్న లను ఆదుపులోకి తీసుకోని వారి వద్ద రూ. 8080/ నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ లు తెలిపారు. ఈ దాడి లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్లో వ్యక్తి మృతి

### వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబసభ్యుల ఆందోళన



లు ఆందోళనకు దిగారు. వారి వివరాల ప్రకారం. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఔషాపూర్ కు చెందిన సందీప్ గౌడ్(37) శనివారం కడుపునొప్పి రావడంతో కుటుంబసభ్యు లు ఉప్పల్ సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ కు తీసు కువచ్చారు. జీర్ణాశయానికి సంబంధించిన సమస్య ఉందని, చికిత్స అందిస్తామని వైద్యులు తెలిపారు. రూ.1.40 లక్షలు వసూలు చేశారు. ఆదివారం పేషెంట్ చనిపోయాడని చెప్పడంతో కుటుంబస భ్యులు కంగు తిన్నారు. హాస్పిటల్ సిబ్బంది సందీప్ గౌడ్ మృతదేహాన్ని అంబులెన్స్ లో వేసి, తీసుకెళ్లండి అని చెప్పడంతో తీవ్ర ఆగ్రహానికి గురై, అర్ధ రాత్రి వరకు అక్కడే బైఠాయించి, ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని,బాధితులతో మాట్లాడారు. తమకు న్యాయం చేసే వరకు ఇక్కడినుంచి కదిలేది లేదని తేల్చిచెప్పారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.


## ఉప్పల్ RTA ఆఫీసు లో దళారుల దోపిడీ



**ఉప్పల్,మహా:** ఉప్పల్ ఆర్టీఏ ఆఫీసులో ప్రస్తుతం ఒక పెద్ద సామాజిక సమస్య ప్రజలకు ఇబ్బందిగా ఉంది.స్థానిక ప్రజల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతుంది, ఇక్కడ దళార్లకు చేతి తాడిపితే కాని అప్లికేషన్లు ముందుకు వెళ్ళని గత్యంతరం కనిపిస్తున్నాయి. ప్రజలు ఈ దళారుల చేతిని తడపకపోతే ఫైల్ ముందుకు పోని పరిస్థితి,ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు,కొన్ని సేవలు వేగంగాను, సులభంగాను జరగాలంట్టే బ్రోకర్లు చేతి తడిపితే అన్ని చిటికెలో అయిపోతున్నాయి ,ఈ సమస్యను పరిష్కరించడానికి, అధికారులు సీసీటీవీ కెమెరాల నిఘా పెంచాలని స్థానిక ప్రజలు విన్నవిస్తున్నారు. దీనివల్ల దళారుల కార్యకలాపాలను అరికట్టడం, అధికారాలు మరియు ప్రజలు కలసి పని చేయడంతో, సమాజంలో నష్టాన్ని తగ్గించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.

## ఎల్ఆర్ఎస్ ద్వారా బల్దియాకు 94 కోట్లు

- గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి
- 14వేల పాట్ల క్రమబద్దీకరణ
- పట్టణ ప్రణాళిక అధికారులను అభినందించిన మేయర్



**వరంగల్, మహా :** 25 శాతం రిబేట్ తో ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా సమారు 14 వేల పాట్లను క్రమబద్దీకరించి ఇప్పటివరకు బల్దియా దాదాపు రూ 94కోట్ల ఆదాయం సేకరించిందని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నివృత్తి కౌంటర్ ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ కు సంబంధించి ప్రజల సందేహాలను పరిష్కరిస్తున్న తీరును పరిశీలించి, నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పట్టణ ప్రణాళికా అధికారులు, సిబ్బంది సమష్టిగా సెలవు రోజుల్లోనూ కృషి చేసి ఈ లక్ష్యాన్ని సాధించడం పట్ల మేయర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సోమవారం 25% రిబేట్ తో అనధికార ప్లాట్ల క్రమబద్ధీకరణకు సోమవారం చివరి రోజు అయినందున రంజాన్ పండుగ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా పది కౌంటర్లను నిర్వహిస్తూ ప్రజల సందేహాలు నివృత్తి చేయడం వల్ల 94 కొట్ల రూపాయలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## పాముకాటుతో రైతు మృతి



**కరీంనగర్, మహా :** పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర నరసింహారెడ్డి (57) అనే రైతు వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు..తనకున్న కొద్దిపాటి భూమిలో వరి నాటు వేసాడు, సాయంత్రం పొలం తిరుగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యారు. గమనించిన పక్క రైతు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం



**హుజూర్ నగర్, మహా:** హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 8:30 గంటల నుండి ఈద్గా వద్దకు చేరుకుని మౌలానా అబ్దుర్ రహీం సాహెబ్,మౌలానా షకీల్ సాహెబ్ పండుగ నమాజ్ చేసి తరవాత ఖుద్బ చదివిపించి ప్రార్థనలు చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ,భీముడు,నవీన్ నాయక్ లు మాట్లాడుతూ ముస్లింలు జరుపుకునే అతిపెద్ద పండుగల్లో రంజాన్ ఒకటి అని ఆధ్యాత్మిక పునరుద్ధరణ హృదయ శుద్ధితో పాటు అల్లాహ్ కృపను పొందే పవిత్రమైన పండుగగా భావిస్తారు. ఈ నెలలో ముస్లింలు కఠినమైన కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తూ దానధర్మాలు చేస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారు. రంజాన్ పండుగ అంటే పేదల ఆకలి బాధలు తెలుసుకొనే విధంగా తమ ప్రార్థనల్లో భాగంగా దేశంలో ఉన్న ప్రజలు సుఖా సంతోషాలతో ఉండాలని,మత సామరస్యంతో కలిసి మెలసి జీవించాలని అల్లాహ్ ను వేడుకున్నారు. ఈద్గా మరియు కబరస్తాన్ డెవలప్మెంట్ కు మంత్రి ఉత్తమ్ తో చర్చించి షాది ఖానాకు ఎకరం స్థలాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. అనంతరం రంజాన్ మాసం ముగిసిన తర్వాత ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ పండుగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ ల మీద కక్ష కట్టి పర్సనల్ చట్టాల్లో తల దూర్చి ట్రిపుల్ తలాఖ్, వక్ఫ్ బోర్డు మీద పెత్తనం చెలాయించే విధంగా నల్ల చట్టాలను తెస్తూ లౌకిక వాదం మీద దాడి చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నదని దానికి నిరసన గా నల్ల రిబ్బన్ ధరించి ఈద్గా లో రంజాన్ పండుగ నమాజ్ కి హాజరు అయ్యామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మట్టంపల్లీ మండల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ వాహబ్,కరీం, షేక్ యాకూబ్ సుభాని షేక్ మస్తాన్, మఠంపల్లి మజీద్ కమిటీ అధ్యక్షులు షేక్ గౌస్మియా అమీర్ సయ్యద్ జలీల్ మఠంపల్లి మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాబ్ కోశాధికారి షేక్ జానీ బాషా మదార్ సాహెబ్,హఫీజ్ ఇమామ్ అలి,రజ్వీ,ఖాజా, రీజ్వాన్, అబుషా అహ్మద్, మగ్బుల్,ఉస్మాన్,కలిం, షరీఫ్ ,మీరా, ముహమ్మద్ , అజహర్,యాసిన్,తదితర యువకులు పాల్గొన్నారు.

## పేదల కంచంలో సన్న బువ్వ

### ఉగాది కానుకగా నేడే సన్న బియ్యం పంపిణీ


### మాజీ సర్పంచ్.. ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి





**హుజూర్ నగర్, మహా :** పేదలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సన్నబియ్యం పంపిణీ నేడు ప్రారంభం కానుందని మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆహార భద్రత కార్డులు కలిగిన పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం ఇస్తామని రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ సంవత్సరాలుగా చెబుతు వచ్చాయి . అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోను కీలక హామీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంది. రేషన్ కార్డులో నమోదైన కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున నేడు రేషన్ షాపులలో అందుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని. ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి పేదవాడు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని నేడు ఉదయం మఠంపల్లి మండల కేంద్రంలోని తుంగం మంగమ్మ భర్త వెంకటయ్య వారి రేషన్ షాపులో ఉదయం 8:30 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ సమాజం మత సామరస్యానికి ప్రతీక



**ఉప్పల్, మహా:** ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,చిల్కానగర్ ఈద్గా లో ప్రత్యేక నమాజ్ లో పాల్గొన్న బన్నాల రంజాన్ పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ ఈద్గా లో ప్రత్యేక నమాజ్ లో పాల్గొన్న,అనంతరం అల్తాఫ్ బాయ్ మరియు మహిముద్ వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## నల్లబ్యాడ్జీలతో ముస్లిం సోదరుల ప్రార్ధనలు



**డోర్నకల్, మహా:** డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీమియా, మోల్ సాబ్ , ముస్లిం మత పెద్దల, అధ్వర్యంలో ముస్లిం సోదరులు నల్లబ్యాడ్జీలతో ప్రార్థనలు నిర్వహించారు.. ఖబరస్తాన్ లో పూర్వీకుల సమాధుల వద్ద పూలు చల్లి దువ నిర్వహించారు .కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు, బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ సర్కార్ కావాలని నల్ల చట్టాలను తీసుకొచ్చి వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారన్నారు.. భారతదేశంలో హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉంటున్నారని తెలిపారు.. మతాల మధ్య నరేంద్ర మోడీ సర్కార్ చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు..వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని అవలంబిస్తున్న నరేంద్ర మోడీ నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరుసు దర్గా పీఠాధిపతి కి శుభాకాంక్షలు తెలిపిన నన్నపునేని



**వరంగల్, మహా :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలకు వారి నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వరంగల్ నగరం లోని ఉరుసు దర్గా పీఠాధిపతి ఉబెద్ బాబా నివాసానికి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, రాజు పటేల్, అహ్మద్, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు



**మేడిపల్లి, మహా :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్దలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈదుల్ ఫితర్" ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్ద మొహమ్మద్ షఫీ రంజాన్ సందేశంలో భాగంగా ప్రతి వ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు అలాయ్ బలయ్ చేసుకుంటా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, షఫీ, ఉరూజ్, ఫిరోజ్, అబ్బాస్, నిజాం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా 5లక్షల ఆర్థిక సహాయం




**హన్మకొండ, మహా :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి 5 లక్షల ఎల్ ఓ సి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అందజేసారు. అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన Md. నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ న్ని అందజేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

## నేడు తుంగతుర్తి నియోజకవర్గం పర్యటించనున్న ఎమ్మెల్యే మందుల సామేలు



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం ఉదయం 10.00 గంటలకు మోత్కూర్ మండలం దత్తప్ప గూడెం గ్రామంలోని రేషన్ షాప్ నెం.06 లో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటలకు అడ్డగూడూరు మండల కేంద్రం లోని రేషన్ షాప్ నెం.1 లో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 12.00 గంటలకు శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలోని రేషన్ షాప్ నెం.1 లో సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గంటలకు జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలోని, రేషన్ షాప్ నెం.4 లో సన్న బియ్యం పంపిణీ పథకం. ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.00 గంటలకు తుంగతుర్తి మండలం వెలుగు పల్లి, గ్రామం లోని రేషన్ షాప్ నెం.15 లో సన్న బియ్యం పంపిణీ పథకం. కార్యక్రమంలో పాల్గొంటారు. ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబంధిత మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు సంబంధిత శాఖ అధికారులు,విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది.

## నిరు పేదను ఆదుకోండి





**హుజూర్ నగర్,మహా :** దయార్ధ్ర హృదయులు నా కుటుంబాన్ని ఆదుకోవాలని దైద బాలస్వామి (ఆటో డ్రైవర్) వేడుకుంటున్నాడు. మఠంపల్లి మండలం రఘునాథ పాలెం గ్రామంలో ఇటీవల కాలంలో కూలీ పనికి వెళుతుండగా ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో నా భార్య దైద మానస కుడి కాలుకు తీవ్ర గాయాలు ఐన సంగతి మీకు తెలిసిందే ఈ ప్రమాదంలో నా భార్య కుడి కాలును హైదరాబాద్ ప్రైవేట్ హాస్పటల్లో వైద్యులు పూర్తిగా తొలగించారు. వైద్య ఖర్చులు ఇప్పటికే లక్షల్లో అయినవి. ఇంకా మూడు, నాలుగు నెలలు వైద్య చికిత్సలు అందించాలి.నాకు అంత స్తోమత లేదు.ఈ సందర్భంలో మిమ్మల్ని వేడుకొనే విషయం ఏమిటంటే మీరు అందించే సహాయం నా కుటుంబానికి ఎంతో విలువైనది.ఎంతో మందికి మీరు సహాయం చేసే ఉంటారు దానిలో భాగంగానే నా కుటుంబ దీన పరిస్థితినీ గుర్తించుకొని మీకు తోసిన విధంగా మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నా నేను ఆటో నడిపితేనే మరియు నా భార్య కూలీ పని చేస్తేనే నాకుటుంబం జీవనం ఇప్పటివరకు గడుస్తుంది ఆమెకు ఇలా జరిగాక హాస్పిటల్ లో ఉండి ఆమెను చూసుకుంటున్నాను.ఇప్పుడు ఆటో నడపడం కూడా నిలిచి పోయింది నాకు ఒక పాప ఒక బాబు ఇద్దరు చిన్నారులు వారి బాధ్యత నా భుజాన పడింది .విరాళాల రూపంలో మీరు అందించే సహాయం నా కుటుంబం మీకు జీవితాంతం రుణ పడి ఉంటాము.ఈ క్రింది యూ. పి. ఐ లేదా యూనియన్ బ్యాంకు అకౌంట్ లో జమ చేస్తారని దయార్థ హృదయులైన మీ అందరినీ వేడుకుంటున్నాను.

UPI NO : 8977375137
ACOUNT : 084610100167302
IFSC : UBIN0808466..

మీ సహాయంకోసం నాకుటుంభం ఎదురు చూస్తూ ఉంటుంది.

## హయత్ నగర్ లో అగ్నిప్రమాదం



**ఎల్బీనగర్,మహా:** హయత్ నగర్ ముదిరాజ్ కాలనీ, లక్ష్మీ ప్రియ కాలనీలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం సామనగర్ లో ఉన్న ఓ స్క్రాప్ గోడౌన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు అంతటా వ్యాపించడంతో గోడౌన్ దగ్ధమైంది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.మంటలు భారీగా ఎగిసిపడటంతో పక్కనే కాళీ స్థలంలో ఉన్న చెట్టుకుప్పలకు పంటలు అంటుకొని అక్కడ పెద్ద ఎత్తున వ్యాపించాయి దీంతో స్థానికులు భయాందోళనకు గురైయ్యారు.అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు.. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రమాదవశాత్తూ జరిగింది..? మరేదైనా కారణం ఉందా..? అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని సుమారు రూ.10లక్షల వరకు ఆస్తినష్టం జరిగి ఉంటుందని హయత్ నగర్ ఇన్స్ పెక్టర్ నాగరాజు తెలిపారు. ప్రమాద సమయంలో గౌడౌన్ లో కార్మికులు లేకపోవడంతో ప్రాణ నష్టం ఏమీ జరగలేదని చెప్పారు.

## రోడ్ల నిర్మాణానికి హెచ్ఎండిఏ సర్వే

### రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో సర్వే చేసిన అధికారులు



**అబ్దుల్లాపూర్ మెట్,మహా:** రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ అధికారులు రోడ్ల విస్తరణ గురించి పరిశీలించారు.సాగర్ రహదారి నుంచి తొర్రూర్ స్కూప్స్ ఐస్క్రీమ్ కంపెనీ వరకు హెచ్ఎండీఏ వేయనున్న 60 ఫీట్ల రోడ్డు నిర్మాణానికై సోమవారం రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించారు.ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ సమీపంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి కమాన్ నుంచి మొదలు కుని సాయి ప్రియ లే అవుట్లోని హైటెన్షన్ లైన్ కింద నుంచి రోడ్డును వేయాలని భావిస్తున్నారు.క్షేత్ర స్థాయిలో పలు ఇళ్ల నిర్మాణాలు పూర్తయి, వాటిల్లో అనేక మంది నివసిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా రోడ్డు నిర్మాణం అంటూ అధికారులు సర్వే నిర్వహిస్తుండటం ఇళ్ల నిర్మాణదారుల్లో గుబులు రేపుతుంది. సాయిప్రియ లేఅవుట్ తర్వాత వ్యవసాయ భూములు, ఒపెన్ ప్లాట్లు ఉన్నాయి.వీటికి పరిహారం చెల్లిస్తేనే ఆడుగు ముందుకు పడనుంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోను ఎన్నికలకు ముందు ఇదే రోడ్డు నిర్మాణానికై పలుమార్లు అధికారులు పరిశీలన చేశారు.ఆయినప్పటికి కార్యరూపం దాల్చలేదు. తాజాగా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు తిరిగి సోమవారం సర్వే నిర్వహించారు. ఈ రోడ్డు నిర్మాణంకు అడ్డుగా ఉన్న నిర్మాణాలు, ప్లాట్లు, రైతుల పొలాల గురించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని, వారి నిర్ణయం మేరకు అడుగు ముందుకు పడనుంది. అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, హెచ్ఎండీఏ అసిస్టెంట్ సిటి ప్లానర్ శైలజ,మండల సర్వేయర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | మంగళవారం, హైదరాబాద్ | 01-04-2025

ANN తెలుగు


### ఎల్ఆర్ఎస్ ప్రక్రియ, పన్ను చెల్లింపు తీరును

## పరిశీలించిన మేయర్



**వరంగల్ మహా :** బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల అనుమానాల నివృత్తి కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ లలో కొనసాగుతున్న ప్రక్రియ తో పాటు సుభేదారి ఈసేవా కేంద్రం లో కొనసాగుతున్న పన్ను చెల్లింపు తీరు ను సోమవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థ నిర్వహణకు సూచనలు చేశరు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపి లు, టిపిఎస్ లు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్ర రంజాన్ పర్వదినం



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మోత్కూరు పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మోత్కూరు ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం భక్తులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు, తెలుపుకున్నారు. ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మోత్కూరు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆధ్యాత్మిక, ఆనందకరమైన వాతావరణంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఈద్ కమిటీ కాజా బాయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్, మహమ్మద్ అలీ, మజీద్, ఇబ్రహీం, హసీం, జానీ, హయాజ్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వారంతా ఈ పవిత్ర రోజున సామరస్య వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకున్నారు. మోత్కూరు పట్టణ వ్యాప్తంగా ఉత్సాహంగా రంజాన్ వేడుకలు కొనసాగాయి.



### ఏఎస్ఐ వీరయ్యకు

## ఘనంగా వీడ్కోలు

**కరీంనగర్, మహా :** కరీంనగర్ కమీషనర్ లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్యను సిసిఎస్ అధికారులు.. తోటి ఉద్యోగులు సోమవారంనాడు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబంతో సమయం గడపాలన్నారు. సిసిఎస్ ఏసిపి కాశయ్య, ఏఎస్ఐ వీరయ్యకు పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు శేఖర్, నాగరాజులతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



**తొర్రూరు, మహా :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రములో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్ యువ కవి పున్నమి వెన్నెల ఫేం సైబర్ యోధుడు చిర్ర సతీష్ ఆధ్వర్యంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ గణేష్ సైబర్ నేరాలపై యుద్ధం సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం సైబర్ నేరాల నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా తొర్రూరు పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గణేష్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కొద్ది ( ఆన్ లైన్ మోసాలు ) సైబర్ మోసాలు పెరిగాయని ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలనీ సైబర్ మోసాలు దేశానికి సరికొత్త సవాల్ అని సైబర్ మోసాల వల్ల ఎంతో మంది ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని సైబర్ నేరాల అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని నివారించడం సాధ్యం అన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకూడదని అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయవద్దు అని ఆయన అన్నారు.మహబూబాబాద్ జిల్లా సైబర్ యోధుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం చిర్ర సతీష్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో ఎవరిని గుడ్డిగా నమ్మవద్దు అని అపరిచిత వ్యక్తులకి ఆధార్ కార్డు నంబర్,బ్యాంకు ఖాతా వివరాలు,పాన్ కార్డు నంబర్,ఎటిఎం పిన్ నెంబర్ ఎవరికీ తెలుపొద్దు అని సోషల్ మీడియాలో వచ్చే వ్యాపార ప్రకటనలు నమ్మవద్దు అని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలనీ ఆయన తెలిపారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయింది కూడా ఎక్కువగా చదువుకున్న వారే కావడం చాలా బాధాకరం అని సైబర్ నేరాల వల్ల భారత దేశం ఏడాది కి వందల కోట్లు నష్టపోతుంది అని ఈ సైబర్ నేరాల నుండి బయటపడడానికి అవగాహనే సరైన పరిష్కారం అని సైబర్ నేర రహిత భారత దేశం కోసం అందరూ కృషి చేయాలని చిర్ర సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ ఉపేందర్ , రాంజీ నాయక్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ఆత్మీయ సోదర బావాన్ని పెంపోందించే సమూహిక నమాజ్ మాసం.. సిపిఎం



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పాటి మట్ల గ్రామంలో అసమానతలు తొలగించి, మత సామరస్యానికి, ఆత్మీయ సోదర బావాన్ని పెంచే సా మూహిక నమాజ్ మాసమే రంజాన్ పండుగ అని, దాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని ముస్లిం (కాశేవారు) సోదరులను వారి కుటుంబాలను కలిసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. త్యాగం, సహనం, దయ, సేవాబావం లాంటి మహోన్నతమైన విలువలకు ప్రతీక రంజాన్ పండుగ అని, అన్నారు. మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, శాంతి సౌభ్రాతృత్వం, ఐక్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నెల రోజుల పాటు ఉపవాసం పాటిస్తూ, ఇతరుల కష్టాలను తెలుసుకోవడం పేదవారిని ఆదుకోవడం లాంటి అధ్యాత్మిక స్ఫూర్తిని మానవాళికి ప్రతిబింబించే పవిత్రమైన మాసమే రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, మెతుకు సాయిలు, అన్నవరం వెంకటయ్య, ఎస్కె, కమాల్ బాబు, బుడేం సాబ్, ఎండీ హుస్సేన్, సలీమ్, మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

### పేదల ముఖాల్లో

## సంతోషం



**నర్సంపేట, మహా :** పేదలకు సన్నబియ్యం అందజేస్తున్నందుకు వారి ముఖాల్లో ఆనందం కనిపిస్తున్నదని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గురిజాల లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్నిఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కలెక్టర్ సత్యశారదతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమని అన్నారు.నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.కేవలం నియోజకవర్గంలో నెలకు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకులు, ఆయా మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు
- కులగణన ద్వారా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు



**కాటారం, మహా :** తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు 90 శాతం సబ్సిడీ తో ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని మంత్రి శ్రీధర్ బాబు స్వగృహం ధన్వాడ గ్రామంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముస్లిం సోదరులకు మంత్రి శ్రీధర్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశంలోనే మొదటిసారిగా కులగనన సర్వే చేసి బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించామన్నారు. గత పది ఏళ్ల లో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైపోయిందని ఎలాంటి నిధులు రాక సంక్షేమం కుంటుపడిందని శ్రీధర్ బాబు ఆరోపించారు. రాజీవ్ యువశక్తి ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ నెల ఐదో తేదీలోపు దరఖాస్తులు తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సబ్సిడీతో యువత కు రుణాలు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఆదేశించారు ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాల కు చెందిన సభ్యులను ఓదార్చి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంతకాని సమ్మయ్య, లింగమల దుర్గయ్య, ఓన్న వంశ వర్ధన్ రావ్, విలాస్ రావ్, చీమల సందీప్, చీమల వెంకటస్వామి,చీటూరి మహేష్, పిల్ళమారి రమేష్,తెప్పెల దేవేందర్ రెడ్డి, సి తిరుపతి,రాజవీరు, గడ్డం కొమరయ్య ,అంగజాల అశోక్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గల గ్రామ గ్రామాన పవిత్ర పండుగ రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఈద్గా లో ముస్లిం సోదరులందరూ ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు అలాయ్, బలాయ్ (ఆలింగనం)ఇచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే రంజాన్ ప్రార్థనలలో వివిధ వర్గాల ప్రజలు బంధువులు స్నేహితులు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాటారం మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటేమియా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు మైనార్టీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసదీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషకంగా గడపాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే ముస్లిం సోదరులు పెద్దఎత్తున మంత్రి శ్రీధర్ బాబును ఆత్మీయంగా పలుకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో రావుతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

- మనలో సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు
- ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది





**వరంగల్, మహా :** యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ గాగుల్షన్ ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ పరిధిలోని మామునూర్ లక్ష్మీపురం గ్రామంలోని ఈద్ గా గుల్షన్ ఈద్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**రంజాన్ పవిత్రమైన పండుగ :ఎమ్మెల్యే నాగరాజు**

రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణ ను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అలాగే నేను ఈ ప్రాంతం నుంచి పెరిగి ఉన్నత విద్యలను అభ్యసించి నా చిన్నతనం నుండి ఎన్నో క్రీడలో పాల్గొన్ని ఒక హాకీ ప్లేయర్ గా అంతర్జాతీయ స్థాయిలో వెళ్లడం నాకు చాలా ఆనందకరమని, ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ, ముస్లిం పెద్దలు బాబా భాయ్, జమీర్, సిధిక్,అఫ్జల్, ఎం.డి సర్వర్, ఎం.డి నయీముద్దీన్ ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈదుల్ ఫితర్

### ఈద్గా వద్ద పండగ సందడి



**ఆదిలాబాద్, మహా :** ముస్లిం సోదరుల ప్రధాన పండగ ఈద్ ఉల్ ఫితర్‌ను ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి జిల్లాకేంద్రంలోని ఈద్గా మైదానం వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలలో ముస్లిములు భారీ ఎత్తుaన పాల్గొన్నారు. సామూహిక నమాజ్ ఆచరించారు. ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు నిర్వహించారు. నమాజ్ అనంతరం ఒకనొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరోవైపు ముస్లిం సోదరులకు ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానం వద్ద జరిగిన ఈద్ నమాజ్ తర్వాత ముస్లింలకు ప్రముఖులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దీంతో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. పలువురు తమ ఇళ్లలో విందు ఏర్పాటు చేసి తమ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులను ఆహ్వానించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపారు. అటు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అభిమానులు ఈద్గా వద్ద ముస్లీం సోదరులను కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ అంటూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.

## కరీంనగర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

### స్నేహితుల నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్





**కరీంనగర్, మహా:** రంజాన్ పండగ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో లో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. కరీంనగర్ లో వారి స్నేహితులు సయ్యద్ షా ఖాజా మొహినుద్దీన్ ఖాద్రి , షాస మొల్ల నివాసానికి వెళ్ళి ఉత్సాహంగా గడిపారు. వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ ఇంటికి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ మోసిన్ నివాసానికి వెళ్ళారు. వారికి కుటుంబ సభ్యులకు స్వీట్స్ తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

### ఉప మేయర్ కు రంజాన్

## శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**వరంగల్, మహా :** రంజాన్ సందర్భంగా సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ నివాసానికి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం 28 డివిజన్ ముస్లిం సోదరులు బాబా బాయ్, మున్నాభాయ్, మైనార్టీ నాయకులు సమీర్ సాకీద్ షేకీబ్ భాష, సలీం, షబ్బీర్, రియాజ్, శియాజ్ ,రిషి, కనిష్క్ ఆరిఫ్, యాకూబ్, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్, అఖిల్, సుధాకర్ రాంబాబు గణేష్ కార్తీక్, డివిజన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**వరంగల్, మహా :** రంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నర్సంపేటలోని ద్వారకా పేటలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల (బాలికలు) ను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో పదవతరగతి విద్యార్థుల తో అట్రాక్ట్ అయ్యారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తమ శ్రేణిలో పాస్ అవ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అయ్యాక విద్యార్థులు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించారు. 10వ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థినులకు బంగారు భవిష్యత్ కు మైలు రాయి అని వారు అన్నారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్ అస్తవ్యస్తంగా అపరి శుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్, తదితరులు ఉన్నారు.

## పండుగ పూట కేంద్రానికి నిరసన సెగ

### వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల రిబ్బన్లతో ముస్లింల నిరసన




**ఆదిలాబాద్, మహా :** ఈదుల్ ఫితర్ వేడుకల్లో భాగంగా ముస్లిములు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఖుత్తాపూర్ ఈద్గా మైదానం వద్ద సామూహిక ప్రార్థనలు, నమాజ్ అనంతరం దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ ప్ల కార్డులను ప్రదర్శించారు. ఈ విషయంలో కేంద్ర పునరాలోచన చేయాలని, బిల్లు రద్దు కోసం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### నిజాయితీ ని చాటుకున్న

## ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్



**నర్సంపేట, మహా :** బస్ లో సెల్ ఫోన్ మర్చిపోయిన ప్రయాణికుడికి తిరిగి అందించి తన నిజాయితీ ని చాటుకున్నారు నర్సంపేట కు చెందిన కండక్టర్ కొమ్మాలు,డ్రైవర్ జి ఎస్ పాణీ లు.సోమవారం TS 07 4031 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ బస్సు లో భానోజీ పేట కు చెందిన కొయ్యల ప్రవీణ్ అనే వ్యక్తి నర్సంపేటలో బస్ ఎక్కి వరంగల్ లో దిగాడు.ఈ క్రమంలో తన సెల్ ఫోను బస్సులోనే మరిచి పోయాడు. వెనక సీటు క్రింద సెల్ ఫోన్ పడిపోయి ఉండడం గమనించిన కండక్టర్ లు నిజాయితీగా బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్,వీరన్న,హెడ్ కానిస్టేబుల్ సమక్షంలో ప్రవీణ్ కు అందజేశారు.ఈ సందర్భంగా కండక్టర్, డ్రైవర్ లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అభినందించారు.


## రంజాన్ వేడుకలలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్, మహా :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ తో కలిసి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. వరంగల్ నగరంలోని మట్టెవాడ, ఎల్బీనగర్, ఖిలా వరంగల్, ఈద్గాల్లో ముస్లింల సోదరుల తో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి ప్రసంగించారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనటం సంతోషాన్నిచ్చిందని ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.

### రాజీవ్ యువ వికాస్ పథకం

## దరఖాస్తుల స్వీకరణ పై సమీక్ష



**జనగామ, మహా :** అర్హులైన వారి నుండి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల తోపాటు ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, ఉన్నతాధికారులు తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి. మంత్రి శ్రీధర్ బాబు, లు కలిసి జిల్లా కలెక్టర్ లతో రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సమీక్ష అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు కూడా దరఖాస్తును డౌన్లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసి ఇవ్వాలని, అలాగే దరఖాస్తు చేయని వారు ఆన్లైన్ లోని దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి ఇవ్వాలని లబ్ధిదారులకు సూచించాలన్నారు. లబ్ధిదారులు పూర్తి చేసిన దరఖాస్తులను మున్సిపాలిటీలోను, మండల కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రాలలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ లైన్ డెస్క్ లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు అవగాహన పరచాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి సమాచారం అందేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

### ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలో

## పాల్గొన్న జిల్లా కలెక్టర్



**జనగామ, మహా :** రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని గీత నగర్ లోని ఈద్గా వద్ద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు అధికారులు, మతపెద్దలు, ప్రజా ప్రతినిధులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రం లోని గీత నగర్ లోని ఖబరస్థాన్ వద్ద ఈద్గా ప్రార్థన మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు.



# వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!

దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా (VI)లో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వొడాఫోన్ ఐడియా ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

### ఈ స్కూటర్ అప్డేట్ ఫీచర్లతో రాబోతుంది
## చూస్తే ఫిదా అవ్వాల్సిందే!



ఈ స్కూటర్ ముందు, వెనుక డిజైన్‌లో కంపెనీ కొన్ని ముఖ్యమైన మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కూటర్ రూపాన్ని మరింత శక్తివంతం చేస్తుంది. సైడ్ ప్యానెల్స్, వంపులు మునుపటి కంటే భిన్నంగా కనిపిస్తాయి. ఇప్పుడు రిఫ్లెక్టర్లను ముందు మడ్ గార్డ్ నుండి ఫుట్ బోర్డ్‌కు మార్చారు. వెనుక నుండి ఈ స్కూటర్ సూపర్‌గా కనిపిస్తుంది. ఇది మరింత స్టైలిష్‌గా ఉంటుంది. ఇంజిన్ వివరాలు బర్గ్‌మన్ స్ట్రీట్ 125 స్కూటర్‌లో సుజుకి కొన్ని కొత్త ఫీచర్లను జోడించే అవకాశం ఉంది. అయితే ఇంజిన్ మాత్రం అలాగే ఉంటుంది. ఈ స్కూటర్ 124 సీసీ, ఎయిర్ కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ఇది 8.58 బీహెచ్పీ శక్తిని, 10 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్ ఓబీడీ 2బీ నిబంధనలకు అనుగుణంగా ఉంటుంది. ఇది మరింత ఇంధన సమర్థత, పర్యావరణ అనుకూలమైనది. బర్గ్‌మన్ స్ట్రీట్ 125 దాని అనేక కారణాల వల్ల భారత మార్కెట్లో చాలా ప్రాచుర్యం పొందింది. ఇది మ్యాక్సీస్కూటర్ డిజైన్ ను పొందుతుంది. పెద్ద, స్టైలిష్ లుక్‌ను ఇస్తుంది. అద్భుతమైన స్టోరేజ్ స్పేస్‌ను కలిగి ఉంది.

### ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి కొత్త రూల్స్
## క్రెడిట్ కార్డుల నుంచి ఇన్‌కం ట్యాక్స్ వరకు మారేవి ఇవే..!




మార్చి నెల నేటితో ముగియనున్నది. రేపటి నుంచి ఏప్రిల్ మాసం మొదలవనున్నాయి. ప్రతి నెలా కొత్తగా రూల్స్ అమలులోకి వస్తుంటాయి. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి సైతం బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్, యూపీఐ రూల్స్, గ్యాస్ ధరల్లో మార్పులు సహా కొన్ని నిబంధనలు మారబోతున్నాయి. దాంతో జనాల జేబుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఏప్రిల్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఒకసారి తెలుసుకుందాం రండి..!

**కొత్త ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు**


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కొత్త పన్ను స్లాబ్‌లు, రేటు మార్పులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సవరించిన ఆదాయపు పన్ను నియమాలు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త ఆదాయపు పన్ను నియమాల ప్రకారం.. సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతం పొందే వ్యక్తులు రూ.75వేల ప్రామాణిక మినహాయింపు ప్రయోజనాన్ని పొందుతారు. దాంతో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. యూపీఐ రూల్స్ సైతం..యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ భద్రతను పెంచడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. చాలాకాలంగా పని చేయని బ్యాంకుల యూపీఐ లావాదేవీలను మూసివేయనున్నారు. యూపీఐకి లింక్ చేయబడిన డియాక్టివేట్ అయిన వాటిని దశలవారీగా తొలగించేందుకు ఎన్‌పీసీఐ బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదేశించింది. యూపీఐకి లింక్ చేసిన మొబైల్ నంబర్ చాలాకాలంగా ఉపయోగించకపోయినట్లయితే ఏప్రిల్ నుంచి నిలిచిపోయే అవకాశం ఉంటుంది.



### మరో ఏడాదిన్నరలో రూ.1,00,000
## దాటనున్న తులం బంగారం ధర..!

బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది.

## ఏప్రిల్ లో వస్తున్న పవర్‌ఫుల్ స్మార్ట ఫోన్లు



శాంసంగ్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వచ్చే అవకాశం ఉంది. ఇది గొప్ప పనితీరును అందిస్తుంది. ఇది స్లిమ్ స్మార్ట్ ఫోన్ కాబట్టి.. ఇందులో టెలిఫోటో లెన్స్ లేదా పెద్ద బ్యాటరీని పొందలేరు. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా తరహాలో 2కే డిస్ ప్లే, 200 ఎంపీ మెయిన్ కెమెరా, టైటానియం ఫ్రేమ్ తదితర ఫీచర్లు ఇందులో ఉండనున్నాయి. మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ ఇది మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ సెగ్మెంట్లో లాంచ్ కానున్న కొత్త తరం మోటో ఎడ్జ్ సిరీస్ మోడల్. మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ప్రాసెసర్తో వస్తుంది, ఇది శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. కర్వ్డ్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే, 45000 వరకు గరిష్ట బ్రైట్‌నెస్‌తో వస్తుంది. ఇందులో 50 మెగాపిక్సెల్ ఎల్వైటీ 700సీ ట్రిపుల్ రియర్ కెమెరా, 32 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉండనున్నాయి.

### ఏప్రిల్‌లో సగం రోజులు బ్యాంకులు బందే
## పూర్తి వివరాలు ఇవే..!

ఏప్రిల్‌లో 15 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు ఆర్బీఐ బ్యాంకుల సెలవులకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. అయితే, బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. దాంతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు వీలుంటుంది. నగదు విత్‌డ్రా కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులో ఉండగా.. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే అవకాశం ఉంది. కొన్ని సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలుంటుంది. ఏప్రిల్‌లో బ్యాంకుల సెలవుల వివరాలు.. ఏప్రిల్ 1న బ్యాంకుల్లో వార్షిక ఖాతాల సర్దుబాటు కారణంగా సెలవు. ఏప్రిల్ 5న తెలంగాణలో బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు సందర్భంగా హాలీడే, ఏప్రిల్ 6న ఆదివారం బ్యాంకులు బంద్, ఏప్రిల్ 8న




రెండో శనివారం సందర్భంగా హాలీడే, ఏప్రిల్ 10న మహావీర్ జయంతి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో సెలవులు, ఏప్రిల్ 13న ఆదివారం సందర్భంగా బ్యాంకుల మూసివేత, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, బిహు, తమిళ సంవత్సరం సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులు మూత, ఏప్రిల్ 15న బెంగాలీ న్యూ ఇయర్ సందర్భంగా అసోం, వెస్ట్ బెంగాల్ సహా పలు బ్యాంకులకు హాలీడే, ఏప్రిల్ 18న గుడ్‌ఫ్రై డే సందర్భంగా పలు ప్రాంతాల్లో బ్యాంకుల మూసివేత, ఏప్రిల్ 20న ఆదివారం సందర్భంగా బ్యాంకులు బంద్, ఏప్రిల్ 21న గరియా పూజ సందర్భంగా త్రిపురలో బ్యాంకులకు సెలవు, ఏప్రిల్ 26న శనివారం సందర్భంగా సెలవు, ఏప్రిల్ 27న ఆదివారం సందర్భంగా సెలవు, ఏప్రిల్ 29న భగవాన్ పరశురామ్ జయంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకుల మూసివేత, ఏప్రిల్ 30న బసవ జయంతి, అక్షయ తృతీయ సందర్భంగా కర్ణాటకలో బ్యాంకులు బంద్.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



### పాలకుల హామీలతో విసిగిపోయిన గ్రామస్తులు
## నిధుల సేకరణతో సొంతంగా వంతెన నిర్మాణం




**లక్నో:** వంతెన కోసం పాలకులు, అధికారులు ఇచ్చిన హామీలతో గ్రామస్తులు విసిగిపోయారు. ఏళ్లుగా నిర్మాణం జరుగకపోవడంతో సొంతంగా నిర్మించుకుంటున్నారు. దీని కోసం కోటి మేర నిధులు సేకరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కాయంపూర్, సోనా గ్రామాల పరిధిలోని మాంగై నదిని దాటేందుకు గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నదిపై వంతెన నిర్మాణం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు సొంతంగా బ్రిడ్జి నిర్మించేందుకు రంగంలోకి దిగారు. దీని కోసం సుమారు కోటి నిధులు సేకరించారు. కాగా, ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్‌లో పనిచేసి పదవీ విరమణ చేసిన రవీంద్ర యాదవ్ ఈ వంతెన నిర్మాణం కోసం చొరవ చూపారు. దీని కోసం రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చారు. నిర్మాణ రంగంలో అనుభవం ఉన్న ఆయన బ్రిడ్జి నిర్మాణాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది ఫిబ్రవరిలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శేఖర్ కుమార్ యాదవ్ సమక్షంలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. దీంతో విరాళాలు ఇచ్చేందుకు మరింత మంది ముందుకు వచ్చారు. మరోవైపు వంతెన నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. 108 అడుగుల ఎత్తులో నదిపై నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే 50 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు. జిల్లా కేంద్రమైన ఘాజీపూర్‌కు దూరం 25 కిలోమీటర్లు తగ్గుతుందని చెప్పారు. విద్య, వైద్యం కోసం నది దాటేందుకు పడవలపై ఆధారపడాల్సిన అవసరం, వరదల వల్ల ఇబ్బందులు ఉండవని అన్నారు. కాగా, గ్రామస్తులు నిధులు సేకరించి సొంతంగా వంతెన నిర్మిస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. పాలకవర్గం అనుమతి లేకుండా నిర్మిస్తున్న నేపథ్యంలో ఎదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించారు. మీడియా ద్వారా ఈ వంతెన నిర్మాణం గురించి తెలిసిందన్నారు.

### 2 వేలు దాటిన మయన్మార్ భూకంపం
## మృతుల సంఖ్య.. 3 వేల మందికి గాయాలు



మయన్మార్ దేశాన్ని అత్యంత శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నిమిషాల వ్యవధిలోనే సంభవించిన రెండు భూకంపాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఆ తర్వాత కూడా పలుమార్లు భూమి కంపించింది. ఇక ఈ విపత్తులో మయన్మార్ వ్యాప్తంగా రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వారిని సురక్షితంగా బయటకు తీసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రస్తుత విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశముందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేస్తున్నది.

### రోడ్డు మధ్యలో డ్యాన్స్ చేసిన పోలీస్ భార్య
## తర్వాత ఏం జరిగిందంటే?



**చండీగఢ్:** సోషల్ మీడియా రీల్ కోసం పోలీస్ భార్య ప్రయత్నించింది. రోడ్డు మధ్యలో డ్యాన్స్ చేసింది. దీని కోసం ట్రాఫిక్‌ను నిలిపివేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. ఇది పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఆ పోలీస్‌ను సస్పెండ్ చేశారు. మార్చి 20న చండీగఢ్‌లోని సెక్టార్ 20 రోడ్డు మధ్యలో పోలీస్ కానిస్టేబుల్ భార్య జ్యోతి డ్యాన్స్ చేసింది. సోషల్ మీడియాలో రీల్ కోసం వీడియో రికార్డ్ చేసింది. హర్యానీ పాటకు ఆమె డ్యాన్స్ కోసం ట్రాఫిక్‌ను నిలిపివేశారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా, పోలీస్ కానిస్టేబుల్ అజయ్ కుందు భార్య డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించేలా రోడ్డు మధ్యలో ఆమె డ్యాన్స్ చేయడంపై పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో డ్యాన్స్ చేసిన జ్యోతి, రికార్డ్ చేసిన ఆమె బంధువైన పూజపై చండీగఢ్ పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు పోలీస్ కానిస్టేబుల్ అజయ్ ఇన్‌స్టాగ్రామ్ నుంచి డ్యాన్స్ రీల్‌ను ఆయన భార్య పోస్ట్ చేయడంపై కూడా అధికారులు చర్యలు చేపడ్డారు. సెక్టార్ 19 పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ అజయ్‌ను సస్పెండ్ చేశారు.

### మారిన్ లీపెన్‌పై అయిదేళ్ల నిషేధం
## ఫ్రాన్స్ అధ్యక్ష రేసుకు దూరం



పారిస్: ఫ్రాన్స్‌లోని అతివాద నేషనల్ ర్యాలీ పార్టీకి చెందిన పాపులర్ నేత మారిన్ లీపెన్ పై అయిదేళ్ల బ్యాన్ విధించింది పారిస్ కోర్టు. దీంతో ఆమె 2027లో జరగబోయే ఫ్రాన్స్ అధ్యక్ష రేసుకు దూరం కానున్నారు. యురోపియన్ యూనియన్ నిధుల్ని దుర్వినియోగం చేసినట్లు లీపెన్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఆమెతో పాటు ఇతర నేతలు కూడా ఆ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయిదేళ్ల బ్యాన్‌పై ఎటువంటి అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. జడ్జి పూర్తి తీర్పును చదవకముందే.. లీపెన్ కోర్టు నుంచి వెళ్లిపోయారు. నేషనల్ ర్యాలీ పార్టీకి ఈయూ నిధుల్ని మళ్లించినట్లు లీపెన్‌పై ఆరోపణలు ఉన్నాయి. 2004 నుంచి 2016 మధ్య కాలంలో.. లీపెన్ తమ పార్టీకి సుమారు 33 లక్షల డాలర్లు నిధుల్ని మళ్లించినట్లు కోర్టు కేసులో తేలింది. ఈ కేసులో లీపెన్‌తో మరో 8 మంది ఈయూ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. అయితే లీపెన్ గతంలో మూడు సార్లు ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడ్డారు. 2022లో ఎమ్మాన్యువల్ మాక్రన్ చేతిలో ఆమె ఓడిపోయారు. లీపెన్‌ను అతివాద నేతగా ఆమె విమర్శకులు పిలుస్తుంటారు. ఈయూ విధానాలను ఆమె అనేక సందర్భాల్లో వ్యతిరేకించారు.

### భార్య, ఐదేళ్ల కుమారుడ్ని
## దారుణంగా చంపిన వ్యక్తి




**రాంచీ:** భార్య, ఐదేళ్ల కుమారుడ్ని ఒక వ్యక్తి దారుణంగా చంపాడు. పెన్నంతో వారి తలలపై కొట్టి, బ్లేడ్‌తో గొంతులు కోసి హత్య చేశాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. జార్ఖండ్‌లోని సరైకేలా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కపాలి ఓపీ ప్రాంతానికి చెందిన సుఖ్‌రామ్ ముండా మద్యానికి బానిసయ్యాడు. భార్య, కుమారుడ్ని వేధించసాగాడు. సోమవారం తెల్లవారుజామున దారుణానికి పాల్పడ్డాడు. భార్య, కుమారుడి తలలపై పెన్నంతో కొట్టాడు. బ్లేడ్‌తో వారి గొంతులు కోసి హత్య చేశాడు. ఆ తర్వాత ఇంటి నుంచి పారిపోయాడు.

### రంజాన్ వేళ ఆ ఇంట్లో విషాదం
## చిన్నారి ప్రాణం తీసిన మైనర్ డ్రైవింగ్..!



దేశ రాజధాని ఢిల్లీ లోని ఆ కుటుంబం రంజాన్ సంబురాలు చేసుకుంటోంది. కుటుంబ సభ్యులు, పిల్లలతో ఇళ్లంతా సందడిగా ఉంది. కానీ కొన్ని గంటల్లోనే ఆ ఆనందం ఆవిరైంది. మైనర్ కారు డ్రైవింగ్ ఆ ఇంట్లో విషాదాన్ని నింపింది. ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై నుంచి కారు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని పహర్‌గంజ్ ఏరియాకు చెందిన ముస్లిం కుటుంబం రంజాన్ సంబురాల్లో ఉంది. వారి రెండేళ్ల చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటోంది. అంతకుముందే వారి పొరుగింటి వ్యక్తి పంకజ్ అగర్వాల్ 15 ఏళ్ల కుమారుడు తండ్రి కారును తీసుకుని బయటికి వెళ్లాడు. తిరిగి వస్తూ ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికపై పైనుంచి కారు పోనిచ్చాడు. ఈ ఘటనలో బాలిక తీవ్రంగా గాయపడింది. ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. దాంతో అప్పటిదాకా సంబురంగా ఉన్న కుటుంబంలో ఏడుపులు మొదలయ్యాయి. ఆనందంగా గడిపిన కుటుంబంలో విషాదం అలుముకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిర్లక్ష్యంగా కారు నడిపినందుకు బాలుడి తండ్రి పంకజ్ అగర్వాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ ఘటన మైనర్‌లకు వాహనం ఇవ్వకుండా కఠిన చట్టం చేయాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తుచేసింది.

### అప్పులు తీర్చేందుకు
## సొంత ఇంట్లో చోరీకి పాల్పడిన వ్యక్తి, అరెస్ట్

న్యూఢిల్లీ: బ్యాంకు అప్పులు తీర్చేందుకు ఒక వ్యక్తి సొంత ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. ఇంట్లోని బంగారు నగలు, డబ్బు అపహరించాడు. తన ఇంట్లో దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు దొంగ అతడేనని గుర్తించి అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తమ్ నగర్‌లో నివసించే బుట్టా సింగ్, ఏసీ టెక్నీషియన్. 2022లో ఒక షాపు కొనుగోలు కోసం బ్యాంకు నుంచి రుణం తీసుకున్నాడు. దాని పునరుద్ధరణ కోసం మరో లోన్ తీసుకున్నాడు. అలాగే బ్యాంకు నుంచి అప్పు తీసుకుని సెవెన్ సీటర్ టాక్సీని కొనుగోలు చేశాడు. దీంతో ఈ అప్పుల వల్ల తీవ్రమైన ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాడు. కాగా, మార్చి 21న తన ఇంట్లో దొంగతనం జరిగిందని స్థానిక పోలీసులకు బుట్టా సింగ్ ఫిర్యాదు చేశాడు. ఇంట్లో ఉన్న బంగారు నెక్లెస్ సెట్, బంగారు మంగళసూత్రం, రెండు బంగారు ఉంగరాలు, బంగారు గొలుసు, రూ.45 వేల నగదును దొంగలు చోరీ చేసినట్లు ఆరోపించాడు. భార్య సరుకుల కోసం బయటకు వెళ్లినప్పుడు, పిల్లలు స్కూల్‌లో ఉన్నప్పుడు ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల మధ్య ఈ దొంగతనం జరిగినట్లు పోలీసులకు చెప్పాడు. మరోవైపు



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. బుట్టా సింగ్ ఇంట్లోకి ఎవరూ చొరబడలేదని గ్రహించారు. అయితే అతడే తన ఇంట్లోకి వెళ్లి 9 నిమిషాల్లో బయటకు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్నారు. అతడి మొబైల్ ఫోన్‌లో బ్యాంకు అప్పుల మెసేజ్‌లను పరిశీలించారు. కాగా, బుట్టా సింగ్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడ్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నిజం ఒప్పుకున్నాడు. దీంతో గోల్డ్ చెన్, గోల్డ్ రింగ్స్‌ను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. మిగతా బంగారు వస్తువులను తనఖా పెట్టినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అతడ్ని అరెస్ట్ చేశారు. అయితే ఆ వ్యక్తిపై గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని పోలీస్ అధికారి వెల్లడించారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | మంగళవారం, హైదరాబాద్ | 01-04-2025

ANN తెలుగు





## పోలీసులు నన్ను అరెస్ట్ చేయడానికి వచ్చి నాతో మందు కొట్టి వెళ్లిపోయారు :ఆర్జీవీ కామెంట్స్

"నాలుగైదేళ్ల కిందట నేను కొన్ని పోస్టులు ట్వీట్ చేశాను. నాకు ఏమనిపిస్తే అది రాశాను. పెద్దగా ఆలోచించలేదు. కొన్ని గంటల తర్వాత మహేష్ భట్ సర్ ఫోన్ చేశాడు. నీ పోస్టులపై ఆగ్రహం వ్యక్తమవుతోంది కానీ దైవదూషణ అనేది చట్ట వ్యతిరేకం మాత్రం కాదు అని అన్నాడు. అతడు దేని గురించి మాట్లాడుతున్నాడో నాకు అర్థం కాలేదు. ఎందుకంటే నేను అప్పటికే మరచిపోయాను" అని ఆర్జీవీ చెప్పాడు. ఈ వివాదాస్పద ట్వీట్లు చేసిన తనపై ఆరేడు కేసులు నమోదైనట్లు కూడా ఈ ఇంటర్వ్యూలో ఆర్జీవీ వెల్లడించాడు. అయితే తనను పోలీసులు అరెస్ట్ చేయడానికి వచ్చే సమయానికి పెద్ద ట్విస్ట్ రావడంతో వాళ్లు తనను అరెస్ట్ చేయడానికి బదులు ఓ డ్రింక్ తాగి వెళ్లిపోయారని వర్మ వెల్లడించాడు. "అన్ని కేసులేంటన్నది మేం చూస్తున్నాం. కానీ పోలీసులు నా ఆఫీసుకు వచ్చే సమయానికి అదే రోజు కోర్టు ఆ చట్టాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సెక్షన్ల కిందే నాపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులకు ఏం చేయాలో అర్థం కాలేదు. వాళ్లందరూ నాతో పాటు కూర్చొని మందు కొట్టి వెళ్లిపోయారు. నేను చేసే చాలా ట్వీట్లు తెలియకే చేస్తాను. కొన్నిసార్లు కొందరిని రెచ్చగొట్టాలన్న ఉద్దేశంతోనే చేస్తాను" అని ఆర్జీవీ చెప్పాడు.

## దూరదర్శని నుంచి బ్యూటిఫుల్ సాంగ్ 'నా నీడ వెళుతుందా' లిరికల్ వీడియో విడుదల



సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా నీడ వెళుతుందా' అనే లిరికల్ వీడియోను సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ నటించిన విరూపాక్ష చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకుని, ప్రస్తుతం యువ సామ్రాట్ నాగచైతన్యతో ఓ ప్రతిష్టాత్మక చిత్రాన్ని తెరకెక్కిస్తున్న కార్తీక్ దండు విడుదల చేశారు. అనురాగ్ కులకర్ణి, సునీత ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు నారాయణ ఆవుల సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. దర్శకుడు మాట్లాడుతూ "ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి.

## ఎల్2 : ఎంపురాన్‌పై మరో వివాదం.. మోహన్ లాల్ ఆస్తులను ధ్వంసం చేస్తామంటున్న రైతు సంఘాలు



ఎల్2 : ఎంపురాన్ సినిమాలో ముల్లై పెరియార్ డ్యామ్‌పై వచ్చే సన్నివేశాలపై రైతు సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. డ్యామ్‌పై వచ్చే సన్నివేశాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆ సన్నివేశాలు తొలగించకపోతే థియేటర్లను ముట్టడిస్తామంటున్నారు. మోహన్ లాల్ ఆస్తులను ధ్వంసం చేస్తామని.. నిర్మాతలకు సంబంధించిన కంపెనీలపై దాడి చేస్తామని రైతుల సంఘాలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో మరి పృథ్విరాజ్ సుకుమారన్ అండ్ మోహన్ లాల్ టీం ఎలా స్పందిస్తుందనేది చూడాలి మరి.


ఈ మూవీలో ఇంద్రజిత్ సుకుమారన్, సనియా అయ్యప్పన్, సాయికుమార్, బజ్జు సంతోష్, ఫజిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

## వామ్మో.. ఈ మెగా హీరో 2 ఏళ్లుగా 100 స్క్రిప్ట్‌లని రిజెక్ట్ చేశాడా ఆశ్చర్యంగా ఉందే..!



చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని మెగా ఫ్యామిలీ నుండి చాలా మంది హీరోలు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి వారు ఇప్పుడు టాప్ హీరోలుగా ఓ వెలుగు వెలుగుతున్నారు. ఇక సాయి తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ మంచి సినిమాలతో ప్రేక్షకులని అలరించాలని ఎంతో కృషి చేస్తున్నారు. అయితే వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం రావడం లేదు. అయితే ఓ మెగా హీరో రెండు ఏళ్లలో ఏకంగా 100 స్క్రిప్ట్‌లని రిజెక్ట్ చేశాడట. మరి ఆ హీరో మరెవరో కాదు వైష్ణవ్ తేజ్. ఉప్పెన సినిమాతో మంచి హిట్ కొట్టిన వైష్ణవ్ ఆ తర్వాత ఏ సినిమాతోను మెప్పించలేకపోయాడు. గత కొద్ది రోజులుగా వైష్ణవ్ తేజ్ సైలెంట్‌గా ఉంటున్నాడు. మరి అతనికి అవకాశాలు రావడం లేదా అంటే ఈ హీరో కోసం నిర్మాతలు వెయిట్ చేస్తూనే ఉన్నారు. పెద్ద నిర్మాతలు సైతం వైష్ణవ్ తేజ్‌తో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారట. కాని వైష్ణవ్ తేజ్ మాత్రం ఒక్క కథకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంలేదట. కొంత మంది నిర్మాతలకు సినిమా చేస్తానని కమిట్ అయిన కథ నచ్చకపోవడంతో హోల్డ్‌లో పెడుతున్నాడట. అన్నపూర్ణ లాంటి పెద్ద బ్యానర్ లో కూడా వైష్ణవ్ తేజ్ సినిమా చేయాల్సి ఉంది. కాని ఎందుకో వైష్ణవ్ తేజ్ ఇప్పుడు ఆసక్తి చూపడం లేదు. వైష్ణవ్ తేజ్ గత రెండేళ్లలో ఏకంగా వంద కథల వరకు విన్నట్టు ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. అన్ని కథలు విన్నా కూడా వైష్ణవ్‌కి ఏ కథ నచ్చడం లేదా అని అభిమానులు ముచ్చటించుకుంటున్నారు. ఉప్పెన తర్వాత వైష్ణవ్ తేజ్ నటించిన కొండపొలం', 'రంగ రంగ వైభవంగా', ఆదికేశవ' సినిమాలు డిజాస్టర్లు అయ్యాయి. ఇక 2023 చివర్లో 'ఆదికేశవ' రిలీజ్ కాగా, అది తేడా కొట్టింది. అందుకే తన తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు అర్థమవుతుంది. మరి ఆలస్యం చేయకుండా పర్‌ఫెక్ట్ కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరించాని మెగా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## వేసవిలో ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమైన హోల్‌సమ్ ఎంటర్‌టైనర్ "ఒక బృందావనం"



కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే "ఒక బృందావనం". నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.


## వెంకటేష్‌ని ఘాడంగా ప్రేమించిన హీరోయిన్ పెళ్లి చేసుకుంటానని ఇంట్లో ఒకటే గొడవ



విక్టరీనే తన ఇంటి పేరుగా మార్చుకున్న వెంకటేష్ ఇప్పటికీ మంచి విజయాలతో దూసుకుపోతున్నారు. వెంకటేష్ సినిమా అంటే ఫ్యామిలీ అంతా కలిసి కూర్చొని చూసేలా ఉంటుంది. వెండితెరపై వెంకటేష్‌ని చూసిన తర్వాత పెళ్లి కాని మహిళలు తమకి ఇలాంటి భర్త దొరికితే బాగుంటుంది కదా అని అనుకుంటారు. వెంకటేష్‌కి లేడి ఫ్యాన్ ఫాలోయింగ్ చాలా ఎక్కువే. ఆయనతో పని చేసిన చాలా మంది హీరోయిన్స్‌కి కూడా వెంకీ ఫేవరేట్ స్టార్. అయితే ఓ హీరోయిన్ అయితే వెంకటేష్‌ని పెళ్లి చేసుకుంటానని ఇంట్లో పెద్ద గొడవే చేసిందట. ఆమె ఎవరో కాదు.. అప్పట్లో ఓ ఊపు ఊపేసిన హీరోయిన్ రాశి. అప్పట్లో యూత్ ఆడియన్స్ ని తెగ అట్రాక్ట్ చేసింది ఈ ముద్దుగుమ్మ.



# క్రీడా వార్తలు SPORTS NEWS






## రికెల్టన్, సూర్య మెరుపులు బోణీ కొట్టిన ముంబై ఇండియన్స్


ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. వాఖండే వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ముంబై ఘన విజయం సాధించింది. 117 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 13 ఓవర్లలోనే చేధించింది. ముంబై బ్యాటర్లలో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(40 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడగా.. ఆఖరిలో సూర్యకుమార్ యాదవ్(7 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 27) మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. రోహిత్ శర్మ(13) మరోసారి నిరాశపరిచాడు. కేకేఆర్ బౌలర్లలో రస్సెల్ ఒక్కడే రెండు వికెట్లు సాధించాడు. నాలుగేసిన అశ్వినీ.. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. ముంబై ఇండియన్స్ బౌలర్ల దాటికి కేవలం 16.2 ఓవర్లలో కేవలం 116 పరుగులకే కుప్పకూలింది. ముంబై బౌలర్లలో అరంగేట్ర పేసర్ అశ్వినీ కుమార్ నాలుగు వికెట్లతో చెలరేగగా.. దీపక్ చాహర్ రెండు, బౌల్ట్, శాంట్నర్, హార్దిక్, విఘ్నేష్ తలా వికెట్ సాధించారు. కేకేఆర్ బ్యాటర్లలో రఘువంశీ(26) పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

## జకోవిచ్ సెంచరీ మిస్.. షాక్ ఇచ్చిన 19 ఏళ్ల కుర్రాడు



న్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ కు షాక్. ఈ లెజెండ్ 100వ సింగిల్ టైటిల్ కు మళ్లీ అడుగు దూరంలో ఆగిపోయాడు. మియామి ఓపెన్ ఫైనల్లో జకోవిచ్ కు భంగపాటు ఎదురైంది. ఈ టైటిల్ పోరులో 19 ఏళ్ల జాకబ్ మెన్సిక్.. జకోవిచ్‌ను కంగు తినిపించాడు. ఇండియన్ టైమ్ ప్రకారం సోమవారం (మార్చి 31) జరిగిన ఈ పోరులో వరుస సెట్లలో మ్యాచ్ గెలిచిన మెన్సిక్ టైటిల్ ఎగరేసుకుపోయాడు. హోరాహోరీగా మియామి ఓపెన్ 1000 టోర్నీ ఫైనల్లో జకోవిచ్, మెన్సిక్ మధ్య ఫైనల్ హోరాహోరీగా సాగింది. 37 ఏళ్ల జకోవిచ్.. 19 ఏళ్ల మెన్సిక్ కు గట్టిపోటీనిచ్చాడు. చివరకు మెన్సిక్ 76 (74), 76 (74) తేడాతో జకోవిచ్ పై విజయం సాధించాడు. రెండు సెట్లూ ఉత్కంఠభరితంగా ఒకేలా సాగాయి. రెండు సెట్లలోనూ టైబ్రేకర్ లోనే ఫలితం తేలింది. చివరకు టైబ్రేకర్ లో జకోవిచ్ తలవంచాల్సి వచ్చింది. ఇద్దరు మాత్రమే ఓపెన్ శకంలో ఇద్దరు పురుష ప్లేయర్స్ మాత్రమే 100, అంతకంటే ఎక్కువ సింగిల్స్ టైటిళ్లు గెలిచారు. జిమ్మీ కానర్స్ (109), రోజర్ ఫెదరర్ (103) మాత్రమే ఈ అరుదైన ఫీట్ సాధించాడు. ఇప్పటికే 99 టైటిళ్లు గెలిచిన జకోవిచ్.. మియామి ఓపెన్ ట్రోఫీతో ఆ ఇద్దరి సరసన చేరాలని అనుకున్నాడు. కానీ మెన్సిక్.. జకోవిచ్ కు బ్రేక్ వేశాడు. వాచిన కన్నుతో ఈ ఫైనల్ మ్యాచ్ లో జకోవిచ్ వాచిన కన్నుతోనే ఆడాడు. వర్షం కారణంగా ఆరు గంటల ఆలస్యంగా ఈ మ్యాచ్ మొదలైంది. కోర్టులోకి వచ్చిన జకోవిచ్ కుడి కంటి చుట్టూ వాపు కనిపించింది. మ్యాచ్‌ను నెమ్మదిగా ప్రారంభించిన జకో తన మొదటి సర్వీస్ గేమ్‌ను కోల్పోయాడు. మొదటి సెట్ లో మార్పు సమయంలో జకో కొన్ని కంటి చుక్కలను వేసుకున్నాడు. కన్ను ఇన్ ఫెక్షన్ తో బాధపడుతున్నట్లు కనిపించాడు. కానీ 24 గ్రాండ్ స్లామ్స్ విన్నరైన జకో ఈ కన్ను వాపు గురించి ఏం చెప్పలేదు.

## డేంజరస్ రఘువంశీ, రింకూ సింగ్ ఔట్ 11 ఓవర్లకు స్కోర్..!



వాంఖడేలో ముంబై ఇండియన్స్ బౌలర్ల ధాటికి కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు డగౌట్‌కు క్యూ కడుతున్నారు. క్రీజులో కుదురుకున్న అంగ్‌క్రిష్ రఘువంశీ(26)ని కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఔట్ చేశాడు. ఆ కాసేపటికే అశ్వనీ కుమార్ బౌలింగ్‌లో రింకూ సింగ్(17) భారీ షాట్ ఆడి నమదర్ ధిర్ చేతికి చిక్కాడు. దాంతో, కోల్‌కతా 74కే ఆరు కీలక వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఇంప్యాక్ట్ ప్లేయర్ మనీశ్ పాండే(19), ఆండ్రూ రస్సెల్ (0) క్రీజులో ఉన్నారు. 11 ఓవర్లకు స్కోర్.. 807. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ట్రెంట్ బౌల్ట్ ఆదిలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే డేంజరస్ సునీల్ నరైన్(0)ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత ఫామ్‌లో ఉన్న క్వింటన్ డికాక్(1)ను దీపక్ చాహర్ వెనక్కి పంపాడు. ఆ కాసేపటికే కెప్టెన్ అజింక్యా రహానే(11)ను అశ్వనీ కుమార్ బోల్తా కొట్టించాడు. 25కే మూడు కీలక వికెట్లు పడిన దశలో కుర్రాళ్లు అంగ్‌క్రిష్ రఘువంశీ(25), వెంటకేశల్ అయ్యర్(3)లు ధాటిగా ఆడే ప్రయత్నం చేశారు. కానీ, చాహర్ మరోసారి తన పేస్ పవర్ చూపిస్తూ అయ్యర్‌ను ఔట్ చేసి డిఫెండింగ్ చాంపియన్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు. 6 ఓవర్లకు కేకేఆర్ స్కోర్.. 414.

## టోపీలు తీసి కరచాలనం.. ధోనీకి రాజస్థాన్ 'రాయల్స్' గౌరవం!



ఆదివారం చెన్నైతో జరిగిన మ్యాచ్ తర్వాత రాజస్థాన్ ఆటగాళ్లు చూపించిన గౌరవం ధోనీ ఫ్యాన్స్‌ని ఆనందంలో ముంచెత్తుతోంది. మ్యాచ్ ముగిశాక కరచాలనం చేస్తూ జట్లు డగౌట్‌కి చేరుకుంటాయి. ఆ సమయంలో ధోనీ దగ్గరకు వచ్చేసరికి రాజస్థాన్ ప్లేయర్లు క్యాప్ తీసి షేక్ హ్యాండ్ ఇచ్చారు. దీనికి సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది రాజస్థాన్ 'రాయల్స్' గౌరవం అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ బోణీ కొట్టింది. వరుసగా రెండు పరాజయాలు చవిచూసిన ఆ జట్టు.. ఈసారి అదరగొట్టింది. బ్యాటుతో నితీశ్ రాణా, బంతితో హసరంగ మెరవడంతో చెన్నైని మట్టికరిపించింది. ఛేదనలో మళ్లీ చతికిలపడ్డ సూపర్‌కింగ్స్.. వరుసగా రెండో ఓటమి చవిచూసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com